
# జర్నలిస్ట్ డైరీ
తెలుగు దినపత్రిక


40ల్లోనూ సత్తా చాటుతున్న ప్రియమణి..
సినిమాల లైనప్ మాములుగా లేదుగా!



08

సంపుటి: 12 సంచిక: 183 మంగళవారం 03-02-2026 పేజీలు: 08 వెల రూ. 3 www.epaperjournalistdiary.com


CVR Chits Pvt. Ltd.
సి.వి.ఆర్. చిట్స్ ప్రైవేట్ లిమిటెడ్
Financial Solutions for Your Needs




2

## పార్లమెంటు లో గందరగోళం

- డోక్లామ్ అంశం ప్రస్తావించిన ప్రతి పక్ష నేత రాహుల్ గాంధీ
- అధికార,ప్రతిపక్షాల మధ్య వాగ్వివాదం



2

## రావి నారాయణ-రెడ్డి స్ఫూర్తితో పని చేస్తున్నాం

# జీవితం నచ్చట్లేదు.. నా వల్ల కావడం లేదు..

- చర్లపల్లి ఆత్మహత్య సంఘటనలో సంచలన విషయాలు
- ఒంటరి తనం భరించలేక దారుణ నిర్ణయం

2



# పుంజుకున్న షేర్ బజార్

భారీ లాభాలతో ముగిసిన దేశీయ స్టాక్ మార్కెట్
25 వేల మార్కును దాటిన నిఫ్టీ

2





2

## సజ్జనార్ ఎవరు... తీర్పు చెప్ప డానికి

- మాజీ మంత్రి హరీష్ రావు ఆగ్రహం
- పోలీసుల పని దర్యాప్తు చేయడం..తీర్పు చెప్పడం కాదు



2

## ఫార్వర్డ్ బ్లాక్ గుర్తుపై తెలంగాణ జాగృతి పోటీ

- జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత
- కేటీఆర్ హరీష్ రావు పై
- మరో సారి తీవ్ర ఆరోపణలు



2

# కాంగ్రెస్ పాలన పై బీజేపీ ఛార్జ్‌షీట్

- విడుదల చేసిన తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు రాంచందర్ రావు
- బూటకపు హామీలు - మోసపూరిత వాగ్దానాలు

## ఫోన్ ట్యాపింగ్ లో శిక్షలు తప్పవు

- ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు

2




ANDHRA
HOSIERY CENTRE
Ph: 27812713, 27812716
Since 1939
Specialist in : All Leading Brand
Ladies Gents Under Garments &
Children Readymades
#129, Parklane, Opp. Gandhi Statue, Secunderabad-500 003



## సజ్జనార్ ఎవరు... తీర్పు చెప్పడానికి

- మాజీ మంత్రి హరీష్ రావు ఆగ్రహం
- పోలీసుల పని దర్యాప్తు చేయడం..తీర్పు చెప్పడం కాదు

**జర్నలిస్ట్ డైరీ,హైదరాబాద్:**

ఫోన్ ట్యాపింగ్ అక్రమమా, సక్రమమా అనేది న్యాయస్థానం నిర్ణయిస్తుందని, ముందే తీర్పు ఇచ్చే అధికారం సిట్ చీఫ్‌కు ఎవరిచ్చారని బీఆర్ఎస్ నేత,మాజీ మంత్రి హరీష్ రావు ప్రశ్నించారు . సిట్ చీఫ్ హోదాలో ఉన్న సజ్జనార్ పక్షపాతంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. కేసీఆర్‌ను కనీసం ప్రతిపక్ష నేతగా కూడా సజ్జనార్ గుర్తించడం లేదన్నారు. సిట్ చీఫ్ రాజకీయ ప్రకటనలు చేస్తున్నారని, అలాంటి పనులు చేయడం మానుకోవాలని సూచించారు. ఫోన్ ట్యాపింగ్ విచారణ పూర్తి కాకముందే.. అది అక్రమం అని ఫోన్ ట్యాపింగ్ అక్రమమా, సక్రమమా అనేది న్యాయస్థానం నిర్ణయిస్తుందని, ముందే తీర్పు ఇచ్చే అధికారం సిట్ చీఫ్‌కు ఎవరిచ్చారని ప్రశ్నించారు . సిట్ చీఫ్ హోదాలో ఉన్న సజ్జనార్ పక్షపాతంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. సిట్ చీఫ్ రాజకీయ ప్రకటనలు చేస్తున్నారని, అలాంటి పనులు చేయడం మానుకోవాలని సూచించారు. హైదరాబాద్ సీపీ, సిట్ చీఫ్ అయిన సజ్జనార్ పక్షపాతంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. పోలీసుల పని దర్యాప్తు మాత్రమేనని, తీర్పులు ఇవ్వడం కాదని హరీష్ రావు హితవు పలికారు . ఫోన్ ట్యాపింగ్ అక్రమమా, సక్రమమా అనేది న్యాయస్థానం నిర్ణయిస్తుందని, ముందే తీర్పు ఇచ్చే అధికారం సిట్ చీఫ్‌కు ఎవరిచ్చారని ప్రశ్నించారు.



## పుంజుకున్న షేర్ బజార్

- భారీ లాభాలతో ముగిసిన దేశీయ స్టాక్ మార్కెట్
- 25 వేల మార్కును దాటిన నిఫ్టీ

**జర్నలిస్ట్ డైరీ,ఇంటర్నెట్ డెస్క్ :**

కేంద్ర బడ్జెట్‌లో ప్రతికూల అంశాల వల్ల ఆదివారం కుప్ప కూలిన షేర్ మార్కెట్ సోమవారం పుంజుకుని లాభాల బాట పట్టింది. పన్నుల అంశాలు మార్కెట్‌ను ఒక్కసారిగా కలవరపెట్టినా, ఇతర ఆర్థిక ప్రోత్సాహక చర్యలు మదుపర్లలో మళ్లీ నమ్మకాన్ని పెంచాయి. ఫలితంగా దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు భారీ లాభాలతో ముగిశాయి. నిన్నటి ప్రత్యేక ట్రేడింగ్ సెషన్‌లో పన్ను ప్రతిపాదనల కారణంగా భారీగా నష్టపోయిన సూచీలు, ఈ రోజు బడ్జెట్‌లోని వృద్ధి దిశగా తీసుకెళ్లే అంశాలపై దృష్టి సారించడంతో జోరు చూపించాయి.ప్రభుత్వ పెట్టుబడులు, మౌలిక సదుపాయాల అభివృద్ధి, పరిశ్రమలకు ఊతం వంటి అంశాలు మార్కెట్‌కు బలాన్నిచ్చాయి. ముఖ్యంగా రిలయన్స్ ఇండస్ట్రీస్, అదానీ పోర్ట్స్ వంటి హెవీవెయిట్ షేర్లకు వచ్చిన బలమైన కొనుగోళ్లతో సూచీలకు గట్టి మద్దతు లభించింది.

ఉదయం స్వల్ప నష్టాల్లో ప్రారంభమైన మార్కెట్, మధ్యాహ్నానికి లాభనష్టాల మధ్య ఊగిసలాడినా, చివరి గంటలో కొనుగోళ్ల ఒత్తిడి పెరగడంతో గణనీయంగా లాభాల్లోకి దూసుకెళ్లింది. ఈ లాభాలతో మదుపర్ల సంపద ఒక్క రోజులోనే సుమారు రూ.5 లక్షల కోట్ల మేర పెరిగి మొత్తం మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ.455 లక్షల కోట్ల స్థాయికి చేరింది. నిఫ్టీ మరోసారి 25 వేల మార్కును దాటడం గమనార్హం.

## ఫోన్ ట్యాపింగ్ లో శిక్షలు తప్పవు

**జర్నలిస్ట్ డైరీ, హైదరాబాద్ :**

ఫోన్ ట్యాపింగ్ కేసులో నేరాలకు పాల్పడిన వారికి శిక్ష తప్పదని తెలంగాణ ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు హెచ్చరించారు. సోమవారం హైదరాబాద్‌లో మీడియా తో ఆయన మాట్లాడుతూ.. చట్టం తన పని తాను చేస్తుందని స్పష్టం చేశారు. భార్యాభర్తల సంభాషణలు వినే దుశ్చర్యకు పాల్పడితే విచారణ జరపాలా వద్దా అని ప్రశ్నించారు. తప్పుచేసి మాపైనే అభియోగాలు మోపుతున్నారని ధ్వజమెత్తారు. సీఎం రేవంత్ రెడ్డికి ఎవరి మీదా కక్ష సాధింపు ఆలోచన లేదని మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం రాష్ట్రానికి చెడ్డపేరు తెచ్చిందన్నారు. సాధారణంగా ఉగ్రవాదులు, ఆటంకవాదుల ఫోన్లను ట్యాప్ చేస్తారని.. కానీ ఇక్కడ నాయకులు, జడ్జిలు, వ్యాపారవేత్తల ఫోన్లనే ట్యాప్ చేశారని చెప్పారు. ఆధారాలు లభించిన నేపథ్యంలో విచారణ జరుగుతోందని తెలిపారు. ఫోన్ ట్యాపింగ్ ఎవరు చేశారు? ఎందుకు చేశారో.? తేల్చాల్సిన బాధ్యత తమ ప్రభుత్వంపై ఉందని మంత్రి శ్రీధర్ బాబు స్పష్టం చేశారు. బీజేపీ నేతలు బండి సంజయ్, కొండా విశ్వేశ్వర్ రెడ్డి, ధర్మపురి అర్వింద్ ఫోన్ ట్యాపింగ్‌పై విచారణ చేయాలని డిమాండ్ చేశారని ప్రస్తావించారు. వారి కుటుంబ సభ్యులు ఫోన్ ట్యాపింగ్ జరిగిందని బీజేపీ నేతలు చెబుతున్నారన్నారు. ఈ నీచానికి ఎవరు ఒడిగట్టారో విచారణ జరిపిస్తున్నామని తెలిపారు.

# జీవితం నచ్చట్లేదు.. నా వల్ల కావడం లేదు..

- చర్లపల్లి ఆత్మహత్య సంఘటనలో సంచలన విషయాలు
- ఒంటరి తనం భరించలేక దారుణ నిర్ణయం

**జర్నలిస్ట్ డైరీ,హైదరాబాద్:**

మేడ్చల్ జిల్లా చర్లపల్లిలో రైలు కింద పడి ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు ఆత్మహత్యకు పాల్పడిన ఘటనలో కీలక విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. చెంగిచర్లకు చెందిన విజయ (35) తన ఇద్దరు పిల్లలు విశాల్(17), చేతన (18)తో కలిసి ఆత్మహత్యకు పాల్పడింది. కాగా చర్లపల్లి రైల్వే స్టేషన్ లో విజయ పార్క్ చేసిన కారులో సూసైడ్ లేఖ లభ్యమైంది. 'నా జీవితం నచ్చట్లేదు.. బతకాలని ప్రయత్నించినా నా వల్ల కావడం లేదు. పిల్లల్ని వదిలి వెళ్లడం నాకు ఇష్టం లేదు. నాతో పాటే పిల్లలను తీసుకువెళ్తున్నా.. క్షమించు అమ్మా' అంటూ రాసి ఉన్నట్లు గుర్తించారు. సురేందర్‌రెడ్డి, విజయరెడ్డిలకు 2007లో వివాహమైంది. సురేందర్‌రెడ్డికి నాలుగేళ్ల క్రితం దుబాయ్‌లో ఉద్యోగం రావటంతో ఆయన అక్కడకు వెళ్లారు. రాఘవేంద్రనగర్‌లో తల్లి పుష్పలతతో కలిసి విజయరెడ్డి పిల్లలతో కలిసి ఉంటున్నారు. ఆమె నగరంలోని ఓ ఐటీ కంపెనీలో టీమ్‌లీడర్‌గా విధులు నిర్వహిస్తున్నారు. నైట్ షిఫ్ట్ కావటంతో పిల్లలిద్దర్నీ హాస్టల్‌స్‌లో ఉంచి చదివిస్తున్నారు. అయితే భార్యభర్తల మధ్య దూరం ఆమెలో ఒంటరిననే భావనను పెంచింది. గత 15 రోజులుగా ఒంటరిదాన్ని అనే ఆలోచన విజయ రెడ్డిని మరింత కుంగదీసింది. ఇదే విషయాన్ని దగ్గరి బంధువులు, స్నేహితులతో పదేపదే పంచుకుంటూ బాధపడేదంటూ ఆమె సమీప బంధువు వివరించారు. విజయరెడ్డి కారులో హాస్టల్స్ వద్దకు వెళ్లి ఇద్దరు పిల్లల్ని అందులో ఎక్కించుకుంది.





చర్లపల్లి రైల్వేస్టేషన్ పార్కింగ్‌లో కారు నిలిపి.. అక్కడే పిల్లల్ని ఆత్మహత్యలకు ఊసిగొలిపింది. పార్కింగ్ స్లిప్ వెనుక వైపు తనకు ఇక జీవించాలని లేదని.. తాను చనిపోతే పిల్లలు ఒంటరవుతారని అందుకే వారిని కూడా తీసుకెళ్తున్నాంటూ సూసైడ్‌నోట్ రాసి కారులోనే వదిలేశారు. అదే సూసైడ్‌లెటర్‌ను ఆమె తన ఫోన్‌లో ఫొటో తీసి తన వాట్సప్‌లో స్టేటస్‌గా కూడా ఉంచినట్టు తెలిసింది. విజయ రెడ్డి చివరిగా ఫోన్‌లో ఎవరితో మాట్లాడింది? చాటింగ్ వివరాలను పోలీసులు సేకరిస్తున్నారు.

## పార్లమెంటు లో గందరగోళం

- డోక్లామ్ అంశం ప్రస్తావించిన ప్రతి పక్ష నేత రాహుల్ గాంధీ
- అధికార,ప్రతిపక్షాల మధ్య వాగ్వివాదం

**జర్నలిస్ట్ డైరీ,ఇంటర్నెట్ డెస్క్ :**



డోక్లామ్ అంశం పై సోమ వారం పార్లమెంటు లో గందరగోళం చెలరేగింది.

బడ్జెట్ సమావేశాల సందర్భంగా లోక్‌సభలో రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాద తీర్మానంపై చర్చ సందర్భంగా సోమవారం ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ డోక్లామ్ అంశాన్ని ప్రస్తావించడంతో గందరగోళం నెలకుంది. ఆర్మీ మాజీ చీఫ్ ముకుంద్ నరవాణే రాసిన పుస్తకంలోని ఓ వ్యాక్యాన్ని రాహుల్ గాంధీ ప్రస్తావించడంపై లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా అభ్యంతరం వ్యక్తం చేశారు. రాహుల్ చెప్పిన పుస్తకం ఎక్కడుంది అని స్పీకర్ ప్రశ్నించారు. రూల్స్ అతిక్రమించవద్దని, పుస్తకం ప్రామాణికత చెప్పాలని పేర్కొన్నారు. సభలో పేపర్ కటింగ్స్, ప్లకార్డులు, ఫ్లెక్సీలు ప్రదర్శించడం నిషేధమని స్పీకర్ వ్యాఖ్యానించారు. సబ్జెక్ట్ మాట్లాడాలంటూ రాహుల్ గాంధీ మైక్ కట్ చేయడంతో కాంగ్రెస్ సహా ప్రతిపక్ష ఎంపీలు తమ సీట్ల నుంచి లేచి నిరసన తెలిపారు.

కేంద్రం నుంచి ఏదో ఒక సమాధానం వస్తుందనే తాను ఈ అంశాన్ని ప్రస్తావించనని రాహుల్ గాంధీ తెలిపారు. ఈ సందర్భంగా పుస్తకం ప్రామాణికత ఏంటో చెప్పాలని స్పీకర్ ప్రశ్నించగా.. ఆ పుస్తకాన్ని విడుదల చేయకుండా అడ్డుకున్నారని రాహుల్ గాంధీ ఆరోపించారు. దీంతో స్పీకర్, రాహుల్ గాంధీ మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది.

రాహుల్ గాంధీ మాత్రం 'వారిని అంతగా భయపెడుతున్నది అందులో ఏముంది? ఒకవేళ భయపడకపోతే, నన్ను చదవడానికి అనుమతించాలి' అన్నారు. రాహుల్ మాట్లాడుతుండగా రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ జోక్యం చేసుకుని రాహుల్ గాంధీ చెబుతున్న

పుస్తకాన్ని సభ ముందు ఉంచాలని సూచించారు .ఆ పుస్తకం ఇంకా ప్రచురితం కాలేదు అని అన్నారు. సభలో పేపర్లు, పుస్తకాలు చదవద్దు అంటూ అధికార పక్షం అభ్యంతరం వ్యక్తం చేసింది.

రాహుల్ గాంధీకి మద్దతుగా ప్రతిపక్ష పార్టీ ఎంపీలు గళమెత్తారు. సమాజ్ వాదీ పార్టీ అధ్యక్షుడు అఖిలేష్ యాదవ్ స్పందిస్తూ.. 'చైనాకు సంబంధించిన ఈ అంశం చాలా సున్నితమైంది.. లోక్‌సభలో ప్రతిపక్ష నేతను మాట్లాడటానికి అనుమతించాలి' అని కోరారు.

## కాంగ్రెస్ పాలన పై బీజేపీ ఛార్జ్‌షీట్

- విడుదల చేసిన తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు రాంచందర్ రావు
- బూటకపు హామీలు - మోసపూరిత వాగ్దానాలు

**జర్నలిస్ట్ డైరీ, హైదరాబాద్:**



రేవంత్ రెడ్డి సారథ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం రెండేళ్ల పాలన పై బిజెపి ఛార్జ్‌షీట్ విడుదల చేసింది.

సోమవారం హైదరాబాద్‌లోని పీపుల్స్ ప్లాజాలో 'బూటకపు హామీలు మోసపూరిత వాగ్దానాలు' అంటూ కాంగ్రెస్ పాలనపై తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు ఛార్జ్‌షీట్ విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ బూటకపు హామీలు, మోసపూరిత వాగ్దానాలు, సేవ్ తెలంగాణ, ఓట్ బీజేపీ థీమ్‌తో ఈ ఛార్జ్ షీట్‌ను విడుదల చేశామన్నారు. సేవ్ తెలంగాణ.. ఓట్ బీజేపీ నినాదంతో ప్రజల్లోకి వెళ్తామని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు. ప్రజలు ఆలోచించాలని, గతంలో రెండు పార్టీలకు అవకాశం ఇచ్చారని.. ఒకసారి బీజేపీకి కూడా అవకాశం ఇవ్వండంటూ రాంచందర్ రావు విజ్ఞప్తి చేశారు. గ్యారెంటీల పేరుతో కాంగ్రెస్ ఓట్లు దండుకున్నదే కానీ ప్రజలకు చేసిందేమీ లేదని విమర్శించారు. రిటైర్డ్ ఉద్యోగులకు పెన్షన్ ఇవ్వలేని పరిస్థితుల్లో రేవంత్ ప్రభుత్వం ఉండటం దురదృష్టకరమని వ్యాఖ్యానించారు. ఉస్మానియా యూనివర్సిటీకి రూ.1000 కోట్లు ఇస్తామని సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారని.. కానీ నేటికి ఒక్క పైసా కూడా ఇవ్వలేదని గుర్తు చేశారు. ఆరోగ్య శ్రీ పథకం కింద వేల కోట్ల రూపాయిల బకాయిలు పెండింగ్‌లో ఉన్నాయని చెప్పారు. రాష్ట్రంలో విద్య, వైద్యం పూర్తిగా కుంటుపడ్డాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇచ్చిన వాగ్దానాల్లో ఏ ఒక్కటీ సంపూర్తిగా అమలు కాలేదన్నారు. కేంద్ర ప్రభుత్వ పథకాలు నేరుగా లబ్ధిదారులకు అందుతున్నాయని.. తద్వారా లక్షలాది మంది లబ్ధి పొందుతున్నారని వివరించారు. షో పుటప్ తప్ప.. రాష్ట్రంలో ఒక్క ఇందిరమ్మ ఇల్లు లేదంటూ రేవంత్ ప్రభుత్వంపై మండిపడ్డారు. ఓట్ల కలెక్షన్ల కోసమే ఇందిరమ్మ ఇళ్లు అంటూ ఎద్దేవా చేశారు. మున్సిపాలిటీలకు చేసిందేమిటో చెప్పాలంటూ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఈ సందర్భంగా ఆయన నిలదీశారు. మున్సిపల్ కార్పొరేషన్లలో టాక్సీల పేరు మీద భారీ కుంభకోణం జరుగుతోందని విమర్శించారు. దీనిలో రూ. 250 కోట్లకుపైగా కుంభకోణం జరిగిందని వివరించారు. మున్సిపాలిటీలకు వచ్చే నిధుల్లో ప్రతి పైసా కేంద్ర ప్రభుత్వం నుంచి వస్తున్నవేనని గుర్తు చేశారు. రాష్ట్రంలో రహదారులన్నీ అధ్వానంగా మారాయని.. నిత్యం రోడ్డు ప్రమాదాల వల్ల అనేక మంది మరణిస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో నేరాల సంఖ్య విపరీతంగా పెరిగిపోయిందంటూ ఆందోళన వ్యక్తం చేశారు. పార్లమెంటు సభ్యుడు ఈటెల రాజేందర్ తో పాటు పలువురు నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## రావి నారాయణరెడ్డి స్ఫూర్తితో పని చేస్తున్నాం

- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
- జస్టిస్ సుదర్శన్ రెడ్డికి రావి నారాయణరెడ్డి పురస్కారం

**జర్నలిస్ట్ డైరీ,హైదరాబాద్:**

స్వాతంత్ర సమరయోధుడు, రావి నారాయణరెడ్డి స్ఫూర్తితో తాము పని చేస్తున్నామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. సోమవారం హైదరాబాద్‌లో సుప్రీంకోర్టు మాజీ జడ్జి జస్టిస్ సుదర్శన్ రెడ్డికి రావి నారాయణరెడ్డి జాతీయ పురస్కారాన్ని సీఎం రేవంత్ రెడ్డి అందజేశారు. అనంతరం సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. జస్టిస్ సుదర్శన్‌రెడ్డికి రావి నారాయణరెడ్డి పురస్కారం ఇవ్వడం సముచితమన్నారు. నిజాం పాలకులకు వ్యతిరేకంగా రావి నారాయణరెడ్డి పోరాడారని గుర్తు చేశారు. పేదలకు 500 ఎకరాలు పంచి అందరికీ ఆదర్శంగా నిలిచారని పేర్కొన్నారు. చరిత్రలో చాలా మంది స్వేచ్ఛ కోసం పోరాటాలు చేశారని.. గొప్ప నాయకులను ప్రజలు ఎప్పుడూ గుర్తు పెట్టుకుంటారని పేర్కొన్నారు. ఈ తరంలో జైపాల్‌రెడ్డి, సుదర్శన్‌రెడ్డి తమకు స్ఫూర్తి అని సీఎం రేవంత్ స్పష్టం చేశారు. స్వాతంత్ర్యం కోసం పోరాడిన జాతిపిత మహాత్మా గాంధీ ఏనాడైనా పదవులు తీసుకున్నారా? సొంత కుటుంబం కోసం ఆనాడు ఆయన పోరాడారా? అంటూ సీఎం రేవంత్ రెడ్డి ప్రశ్నించారు. అయితే రాష్ట్రంలో వింత వాతావరణం నెలకొందన్నారు. బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్‌ను తెలంగాణ జాతిపిత అని వాళ్లే చెప్పుకుంటారని వ్యంగ్యంగా అన్నారు. ఉద్యమకారుడు అంటూ వాళ్ల వాళ్లే రాసుకుంటారని గుర్తు చేశారు. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో కేసీఆర్‌కు సిట్ నోటీసులు ఇస్తే మొత్తం తెలంగాణ సమాజానికే ఇచ్చినట్లా? అంటూ ఆయన సందేహం వ్యక్తం చేశారు. సర్వం త్యాగం చేసిన వారు జాతిపితలు, ఉద్యమ నేతలు అవుతారని స్పష్టం చేశారు. కానీ తెలంగాణ వచ్చిన తర్వాత పదవులన్నీకేసీఆర్ కుటుంబానికే వచ్చాయన్నారు. పదవులన్నీ మీరే తీసుకుంటే.. మీరు జాతిపిత ఎలా అవుతారంటూ కేసీఆర్ కుటుంబాన్ని సీఎం రేవంత్ రెడ్డి సూటిగా ప్రశ్నించారు. ప్రొ. కోదండరామ్ ఉద్యమకారుడు కాదా? ఉద్యమ సమయంలో పార్టీలన్నీ సఫలం కాలేదని.. ఆ క్రమంలో అన్ని రాజకీయ పక్షాలను.. జేఏసీగా ఏర్పాటు చేసి కోదండరామ్ పోరాడలేదా? అంటూ ప్రశ్నించారు. కాగా విదేశీ పర్యటన ముగించుకుని హైదరాబాద్ తిరిగి వచ్చిన ముఖ్యమంత్రి కి పలువురు మంత్రులు,పార్టీ నాయకులు కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు.

## ఫార్వర్డ్ బ్లాక్ గుర్తుపై తెలంగాణ జాగృతి పోటీ

- జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత
- కేటీఆర్ హరీష్ రావు పై
- మరో సారి తీవ్ర ఆరోపణలు
- రేవంత్‌రెడ్డితో హరీశ్‌రావు కుమ్మక్కు

**జర్నలిస్ట్ డైరీ,హైదరాబాద్:**

కేటీఆర్ హరీష్ రావు పై తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత మరో సారి తీవ్ర ఆరోపణలు చేశారు. తెలంగాణ జాగృతి కార్యాలయంలో సోమవారం మీడియాతో కవిత మాట్లాడారు. కేటీఆర్ మాటలు నియంతృత్వం, రాచరికపు పోకడలకు నిదర్శనమని విమర్శించారు. మున్సిపల్ ఎన్నికల్లో కులం కాదని.. గుణం చూసి ఓటేయాలని పిలుపునిచ్చారు. పైసలు కాదని.. పని చేసేవారికి ఓటు వేయాలని సూచించారు. మంచి అభ్యర్థులు ఏ పార్టీ నుంచి పోటీ చేసిన ఓటు వేయాలని కోరారు. తెలంగాణ జాగృతి తరపున మంచి అభ్యర్థులు ఫార్వర్డ్ బ్లాక్ గుర్తుపై పోటీ చేస్తున్నారని కవిత పేర్కొన్నారు. రేవంత్‌రెడ్డితో హరీశ్‌రావు కుమ్మక్కు అయి.. నాటకాలాడుతున్నారని కవిత విమర్శలు చేశారు. ఫోన్ ట్యాపింగ్ అంశంలో ఫెయిర్‌గా విచారణ జరగాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ హయాంలో జరిగిన ఫోన్ ట్యాపింగ్‌పై కేసీఆర్‌ని సిట్ విచారణకు పిలిచిందని ప్రస్తావించారు. ఈ కేసులో సిట్ విచారణకు పిలిస్తే ఎవరైనా పోక తప్పదని కవిత స్పష్టం చేశారు. కేంద్రప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో తెలంగాణకు మోదీ సర్కార్ అన్యాయం చేసిందని కవిత విమర్శలు చేశారు. హైదరాబాద్‌లో వరుసగా అగ్నిప్రమాదాలు జరుగుతున్న ప్రభుత్వం ఎందుకు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ప్రశ్నించారు. గంజాయి ముఠా దాడులకు పాల్పడుతున్న కాంగ్రెస్ సర్కార్ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ఆరోపించారు. సీఎం రేవంత్‌రెడ్డి హార్వర్డ్ యూనివర్సిటీ ఫీజు సొంతంగా కట్టుకున్నారా..? ప్రభుత్వ సొమ్ముతో కట్టారా అని ప్రశ్నించారు. రేవంత్‌రెడ్డి ఈ విషయంపై ప్రజలకు సమాధానం చెప్పాలని కవిత డిమాండ్ చేశారు. సీఎం రేవంత్‌రెడ్డి దావోస్ వెళ్లి ఎన్ని ఎంఓయూలు చేసుకున్నారని నిలదీశారు. ఫేక్ కంపెనీలతో కాంగ్రెస్ ప్రభుత్వం ఎంఓయూలు చేసుకుందని ఆక్షేపించారు. కాంగ్రెస్ ఫేక్ ఎంఓయూలపై యువత దృష్టి పెట్టాలని సూచించారు. ఫేక్ ఎంఓయూలపై జాగృతి పోరాటం చేస్తుందని కవిత పేర్కొన్నారు.

## హైదరాబాద్ అపార్ట్‌మెంట్‌లో గంజాయి సాగు

హైదరాబాద్‌లో షాకింగ్ ఘటన వెలుగుజూసింది. గంజాయి కి అలవాటు పడిన ఇద్దరు యువకులు ఏకంగా ఇంట్లోనే సాగు చేశాడు. ఆన్‌లైన్‌లో విత్తనాలు కొని అపార్ట్‌మెంట్‌లోని పూల కుండీల్లో సాగు చేశారు. సోమవారం టాస్క్‌ఫోర్స్ అధికారుల దాడుల్లో 12 గ్రాముల గంజాయి లభ్యమైంది. నిందితులు ధ్రువ్ ఠాకూర్(ఢిల్లీ), అర్పిత్ స్టీఫెన్ ప్రకాశ్(యూపీ)లను అరెస్ట్ చేశారు. ఏ ఏరియాలో అనే వివరాలు ఇంకా వెల్లడించలేదు. మరోవైపు ఇలాంటి ఘటనే ఇటీవల సంగారెడ్డిలో చోటుచేసుకున్న విషయం తెలిసిందే. ఏకంగా ఆలయ ప్రాంగణాన్నే గంజాయి తోటగా మార్చేశాడు ఓ పూజారి. సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ మండలం పంచగాం గ్రామంలో వెలుగుచూసిన ఈ ఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపింది.

# పేద ప్రజలకు వరం ముఖ్యమంత్రి సహాయ నిధి

**జర్నలిస్ట్ డైరీ, నాగారం:-**
సీఎంఆర్ఎఫ్ పేద, మధ్య తరగతి ప్రజలకు వరంగా మారిందని ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మందుముల పరమేశ్వర్‌రెడ్డి పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో సీఎం రేవంత్‌రెడ్డి అర్హులం దరికీ కూడా సీఎంఆర్ఎఫ్ కింద మెడికల్ బిల్లులు సకాలంలో చెల్లిస్తున్నారని తెలిపారు. ఉప్పల్ నియోజకవర్గం చెందిన వారికి సీఎంఆర్ఎఫ్ చెక్కులను సోమవారం పరమేశ్వర్‌రెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా
రామ్ కుమార్ కు60 వేల రూపాయలు,
సుజాత కు 60 వేలు,
సురేందర్ రావుకు 60 వేలు, బండారి బిక్షపతికు 60 వేలు
లీనోకు 60 వేలు,
మారతమ్మకు 26 వేలు
రామగిరి తిరుమలకు 28వేల రూపాయల చెక్కులను ఆయన లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో , రామాంతపూర్ డివిజన్ అధ్యక్షుడు మహమ్మద్ రఫిక్, నాచారం డివిజన్ అధ్యక్షుడు బండారి శ్రీకాంత్ గౌడ్, కృష్ణా రెడ్డి, ఈగ అంజయ్య ముదిరాజ్, కొంపల్లి బాలరాజ్, ఆకిటి ఆగం రెడ్డి వల్లపు శ్రీకాంత్ యాదవ్, ఉప్పల్ యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ అధ్యక్షుడు అరుణ్ పటేల్, లూకాస్,మహేంద్ర ముదిరాజ్ తదితర నాయకులు పాల్గొన్నారు.





# వేప చెట్లను కాపాడండి

**జర్నలిస్ట్ డైరీ, నాగారం:-**
గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో నాగారం డివిజన్ లో వేప చెట్లను కాపాడాలని బిఆర్ఎస్ సీనియర్ నాయకులు చిన్నంరాజు సాయినాథ్ గౌడ్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసారు. గతంలో లాగా వేప చెట్లకు వైరస్ వ్యాపించి పచ్చదనంతో మంచి నీడనిచ్చే వేప చెట్లు ఈ మధ్యకాలంలో మళ్లీ అలాంటి వైరస్ వ్యాధితో చెట్లు ఎండిపోతున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా జిహెచ్ఎంసి అధికారులు సిబ్బంది ఈ విషయంలో చొరవ తీసుకొని నాగారంలోని వేప చెట్లకు మళ్లీ పునర్జీవనం పోసి పరిరక్షించాలని ఆయన కోరారు.



# అంబటి రాంబాబు దిష్టి బొమ్మ దగ్ధం

**జర్నలిస్ట్ డైరీ, నాగారం:-**
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పై అనుచిత వ్యాఖ్యలు చేసిన మాజీ మంత్రి అంబటి రాంబాబు దిష్టిబొమ్మను నాగారం టిడిపి శ్రేణులు దగ్ధం చేసి నిరసన తెలిపారు. నాగారం 5వ వార్డు డివిజన్ లో తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా మేడ్చల్ టిడిపి ఇంచార్జి సుంకర వెంకటేష్, నాగారం మున్సిపాలిటీ మాజీ అధ్యక్షులు కొండ జంగారెడ్డి, దమ్మైగూడ మున్సిపల్ మాజీ అధ్యక్షుడు కృష్ణారావు, నాయకురాళ్ళు కొండ సుజాత, నాగారం ఆశ బిందు, సీనియర్ నాయకులు ఉమాశంకర్ గౌడ్, కోటేశ్వరరావు జి ఆంజనేయులు చౌదరి, బ్రహ్మయ్య చౌదరి, ధనంజయ, ఉదిష్ణ రంగారావు, సదాశివరావు, శ్రీనివాస చౌదరి తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర బడ్జెట్ ప్రజావ్యతిరేకం

**జర్నలిస్ట్ డైరీ, బెజ్జంకి:**
పార్లమెంట్‌లో ఆర్థిక మంత్రి నిర్మలా సీతా రామన్ ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్, మోదీ ప్రభుత్వం కొద్దిమంది పెద్ద కార్పొరేట్ సంస్థలు, ధనవంతులు మరియు సంపన్నుల సంకుచిత ప్రయోజనాలకే కట్టుబడి ఉందనే విషయానికి స్పష్టమైన సాక్ష్యంగా నిలిచిందని బెజ్జంకి సీపీఎం మండల కార్యదర్శి శ్రీనివాస్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కార్మిక ప్రజలు, సామాజికంగా దోపిడీకి గురవుతున్న వర్గాలు, అలాగే దేశ ఆర్థిక ప్రయోజనాలను పక్కనపెట్టి ఈ బడ్జెట్ వుందని,
ప్రభుత్వం ఘనతగా చెప్పుకుంటున్న 'ఆర్థిక క్రమశిక్షణ' అనేది వాస్తవానికి కార్పొరేట్ రంగానికి మాత్రమే ఉపయోగపడుతుందని అన్నారు.
2025-26 బడ్జెట్ అంచనాలతో పోలిస్తే, పలు కేంద్ర, కేంద్ర ప్రాయోజిత పథకాల కు నిధులు భారీగా తగ్గాయని, వ్యవసాయం, గ్రామీణ అభివృద్ధి, విద్య, ఆరోగ్యం, సామాజిక సంక్షేమ రంగాల కు కోత పెట్టారని విమర్శించారు. ఎరువులు, ఆహారం, పెట్రోలియం సబ్సిడీల్లో కోతలు విధించడం అన్యాయమన్నారు. ఇది వ్యవసాయ రంగంపై దాడి .. ఉత్పత్తులకు సరైన ధరలు లభించకపోవడం వంటి సంక్షోభాన్ని ఎదుర్కొంటున్న సమయంలో ఈ కోతలు అమానుషమనీ పేర్కొన్నారు.





# కురుమ సంఘం ఆధ్వర్యంలో రమేష్ బాబు పదవీ విరమణ సభ

**జర్నలిస్ట్ డైరీ, కరీంనగర్: జిల్లా**
ఎలక్ట్రిసిటీ డిపార్ట్మెంట్ సూపరిండెంట్ ఇంజనీర్ మేక రమేష్ బాబు ఉద్యోగ పదవీ విరమణ సందర్భంగా సోమవారం రోజున జిల్లా కురుమ సంఘం అధ్యక్షులు కడారి అయిలన్న కురుమ ఆధ్వర్యంలో జిల్లా కురుమ సంఘం నాయకులు శాలువాతో ఘన సన్మానం చేసి, బొకే అందించడం జరిగినది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎలక్ట్రిసిటీ డిపార్ట్మెంట్లో ఏ.ఇ. గా పదవీ బాధ్యతలు చేపట్టి గత 35 సంవత్సరములుగా అంచలంచెలుగా పదోన్నతులు పొంది జిల్లా అధికారిగా మంచిర్యాల, కామారెడ్డి, కరీంనగర్ జిల్లాలలో బాధ్యతలు నిర్వహించి సూపరింటెండెంట్ ఇంజనీర్ గా పదవీ విరమణ పొందినారన్నారు. గత 35 సంవత్సరాలుగా వివిధ హోదాలలో పనిచేసి ఎలాంటి మచ్చలేని అధికారిగా అందరి ఆదరాభిమానాలు, మన్ననలు పొందిన జిల్లా అధికారిగా పదవీ విరమణ పొందడం గర్వించదగ్గ విషయమన్నారు. ఉద్యోగరీత్యా చాలా బిజీగా ఉన్నప్పటికీ కురుమ సంఘానికి సమయం కేటాయించి సహాయ సహకారాలు అందించారని చెప్పారు. కురుమలు విద్యా, ఉద్యోగ రంగాలలో చాలా వెనుకబడి ఉన్న కాలంలోనే వారి పెద్దలు విద్యా, ఉద్యోగ రంగాల్లో స్థిరపడి ఉన్నారన్నారు. అలాంటి వారిని ఆదర్శంగా తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కర్రె రాజు కురుమ, జిల్లా ఉపాధ్యక్షులు యేగుర్ల అశోక్ కురుమ, కురుమ ట్రస్ట్ అధ్యక్షులు చిగుర్ల శ్రీనివాస్ కురుమ, కురుమ ఉద్యోగుల సంఘం జిల్లా కోశాధికారి గుంట రవీందర్ కురుమ తదితర సంఘం నాయకులు పాల్గొన్నారు.

# సరస్వతీ శిశు మందిర్ లో మాతృ సమ్మేళనం

**జర్నలిస్ట్ డైరీ, నాగారం:-**
ఉప్పల్ సరస్వతి శిశు పాఠశాలలో సోమవారం నిర్వహించిన మాతృ సమ్మేళనం, సప్త శక్తి సంగమం కార్యక్రమంలో ఉప్పల్ కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన గావించారు. గుజ్జుల చంద్రకళ అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో
కుటుంబ ప్రబోధన, పర్యావరణం సంబంధించి భారతీయ దృష్టి అనే అంశం పై ప్రస్తావించడం జరిగింది. విశ్వ మాంగళ్య సంస్థ సభ్యులు వరుణి నారి శక్తి అంశము పై క్లుప్తంగా వివరించారు. ముఖ్య అతిథి ఉప్పల్ కార్పొరేటర్ శ్రీ రజిత పరమేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ భారతదేశ మహిళల యొక్క పాత్ర అమోఘం, అన్ని రంగాలలో ధైర్యం తో ప్రతి అంశంలో ముందుకు దూసుకెళ్తూ ఉన్నారన్నారు. మంజుల మాతాజీ విశిష్ట మహిళ, విజయలక్ష్మిలను ఈ సందర్భంగా సన్మానించారు.
ఈ కార్యక్రమంలో గోనె నీరజ, సరూపమ్మ, ఉమా, మందుముల అంజి రెడ్డి, సల్ల ప్రభాకర్ రెడ్డి, అంకన్న గారు రమాదేవి, మొసంగి ఉమాదేవి, శ్యామీర్ పేట సుశీలమ్మ, పంగ రమ్య ధనమ్మలతో మొత్తం 150 మంది మహిళలు పాల్గొన్నారు.






# ఘట్కేసర్ లో ట్రావెల్ విత్ సైరథన్

**జర్నలిస్ట్ డైరీ, ఘట్కేసర్:**
మేడ్చల్ జిల్లా ఘట్కేసర్ సర్కిల్ శివారెడ్డి గూడలో "ట్రావెల్ విత్ సైరథన్" అనే వినూత్న సామాజిక-సాంస్కృతిక కార్యక్రమాన్ని సోమవారం ప్రారంభించారు. డాక్టర్ మధిరాజ్ సైరథన్ తన జీవిత అనుభవాలు, సామాజిక అవగాహనను ప్రజల్లోకి తీసుకెళ్లాలనే ఉద్దేశంతో ఈ ఉచిత ప్రయాణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా తెలంగాణ రాష్ట్రంలోని వరంగల్, హైదరాబాద్, హనుమకొండ, కరీంనగర్, భూపాలపల్లి జిల్లాల నుంచి రైతులు, గ్రాడ్యుయేట్లు, సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్‌లు వంటి విభిన్న నేపథ్యాలకు చెందిన 10 మందిని ఎంపిక చేశారు. మారుమూల గ్రామాలకు చెందిన వీరికి ఇతర రాష్ట్రాలను సందర్శించి కొత్త అనుభవాలు పొందేందుకు ఇది అరుదైన అవకాశంగా మారింది. ఈ యాత్రలో చెన్నై, ఊటీ, పుదుచ్చేరి, తిరువణ్ణామలై, బెంగళూరు వంటి నగరాలను సందర్శించి అక్కడి వైద్యులు, రాజకీయ నాయకులు, రైతులు, స్థానిక సమాజ నాయకులతో పరస్పర చర్చలు జరపనున్నారు. సాంస్కృతిక మార్పిడి, సామాజిక అవగాహన, విజ్ఞాన భాగస్వామ్యాన్ని ప్రోత్సహించడమే "ట్రావెల్ విత్ సైరథన్" కార్యక్రమం ప్రధాన లక్ష్యమని నిర్వాహకులు తెలిపారు. వివిధ ప్రాంతాల ఆచారాలు, వ్యవసాయ పద్ధతులు, ఆరోగ్య సంరక్షణ విధానాలు, పాలనా నమూనాలపై అవగాహన పెంపొందించడంలో ఈ యాత్ర కీలక పాత్ర పోషిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమం సమాజాల మధ్య ఐక్యతను, పరస్పర గౌరవాన్ని పెంపొందించడమే కాకుండా, పాల్గొనేవారు తమ అనుభవాలను ప్రజలతో పంచుకుని సమాజానికి సానుకూల దిశానిర్దేశం చేస్తారని నిర్వాహకులు ఆశాభావం వ్యక్తం చేశారు.



# శంకరపట్నం లో సీఎం కప్ పోటీలు

**జర్నలిస్ట్ డైరీ, శంకరపట్నం:**
క్రీడలకు సంబంధించిన ఒలంపిక్ వంటి విశ్వ వేదికలపై తెలంగాణ క్రీడాకారులు రాణించేలా వారిని తీర్చిదిద్దాలన్నదే ప్రభుత్వ సంకల్పమని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ వెల్లడించారు. సోమవారం శంకరపట్నం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండల స్థాయి సీఎం కప్ క్రీడా పోటీలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ ఒలంపిక్స్ లో భారత ఆటగాళ్లు ఆశించిన స్థాయిలో రాణించలేక పతకాల సాధనలో వెనుకబడిపోతున్నారని, ఈ కారణంగా విశ్వవేదికలపై అవమానకర పరిస్థితులు ఎదుర్కోవాల్సి వస్తున్నదన్నారు. ఈ కారణంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జాతీయ,అంతర్జాతీయ స్థాయిల్లో రాణించేలా తెలంగాణ క్రీడాకారులకు తర్ఫీదు ఇప్పించేందుకు పూనుకొన్నారని చెప్పారు. ఒలంపిక్స్ లో పతకాలను సాధించడమే లక్ష్యంగా పెట్టుకోవడమే కాకుండా ఆ దిశగా ముందడుగు వేసిందన్నారు. అందులో భాగంగానే ఇప్పటికే స్పోర్ట్స్ యూనివర్సిటిని నెలకొల్పిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. భవిష్యత్ లో దేశానికి అత్యుత్తమ క్రీడాకారులను తెలంగాణ రాష్ట్రం నుంచి అందించాలన్నదే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉద్దేశమని పేర్కొన్నారు. క్రీడా పాలసీలో భాగంగానే ప్రభుత్వం విద్యార్థి దశ నుంచే క్రీడలను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం వివిధ కార్యక్రమాలు చేపడుతున్నదని,అందులో భాగంగానే సీఎం కప్ పోటీలను వివిధ స్థాయిల్లో నిర్వహిస్తున్నదని ఆయన చెప్పారు. పాఠశాల స్థాయి నుంచే విద్యార్థులకు క్రీడల పట్ల ఆసక్తిని పెంపొందించేలా చూడాల్సిన బాధ్యత తల్లిదండ్రులతోపాటు గురువులపై ఉందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి భాగ్యలక్ష్మి,శంకరపట్నం ఎంపిడీవో కృష్ణ ప్రసాద్, తహశీల్దార్ సురేఖాదేవి, ఎస్ఐ శేఖర్ రెడ్డి, మాజీ జడ్పీటీసీ బత్తిని శ్రీనివాస్ గౌడ్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గోపగోని బస్వయ్యగౌడ్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నాంపెల్లి తిరుపతి, పార్టీ నాయకులు గట్టు తిరుపతి, ఉప్పుగళ్ల మల్లారెడ్డి, జంపయ్య,గొట్టె మధు, జనగామ రాజయ్యతోపాటు ఉపాధ్యాయులు, యువకులు పాల్గొన్నారు.

# సాయి కృష్ణ ఎన్‌క్లేవ్‌లో కార్పొరేటర్ పర్యటన

**జర్నలిస్ట్ డైరీ, నాగారం:-**
చర్లపల్లి డివిజన్ పరిధిలోని సాయి కృష్ణ ఎన్‌క్లేవ్‌లో జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ సభ్యురాలు, చర్లపల్లి డివిజన్ కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్ సోమవారం పర్యటించారు. ఈ సందర్భంగా కాలనీ వాసులు డ్రైనేజీ సమస్యలు, సీసీ రోడ్ల నిర్మాణం, ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు, వీధిదీపాల వంటి పలు సమస్యలను కార్పొరేటర్ దృష్టికి తీసుకువచ్చారు. కార్పొరేటర్ సానుకూలంగా స్పందించి, త్వరలోనే అవసరమైన పనులు చేపడతామని, హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు భుక్యా శంకర్ నాయక్, ఉపాధ్యక్షులు ఎస్వి తిరుపతి రెడ్డి, ప్రధాన కార్యదర్శి జె శంకర్ గౌడ్, ఏఎంసీ డైరెక్టర్ నాగిళ్ల బాల్ రెడ్డి , కాలనీ వాసులు డి. హంసారావు, కె.శ్రీనివాస్, అగేష్ గౌడ్, అశోక్ గౌడ్, డి. మురళి, పిఎస్ మూర్తి, జె శంకర్ రెడ్డి పాల్గొన్నారు.



# పోలీసులనే తప్పుదోవ పట్టించిన ఏటీఎం దొంగలు

**జర్నలిస్ట్ డైరీ,హైదరాబాద్:**
హైదరాబాద్‌లోని కోఠి ఎస్‌బీఐ ఏటీఎం వద్ద జరిగిన కాల్పుల కేసులో పోలీసులు దర్యాప్తు ముమ్మరం చేశారు. ఈ ఘటనలో నిందితులు చాలా తెలివిగా వ్యవహరించి.. పోలీసులనే తప్పుదోవ పట్టించేలా ప్రవర్తించినట్లు తెలుస్తోంది. గత శనివారం ఉదయం బ్యాంక్ ఏటీఎంలో రూ.6 లక్షల నగదు డిపాజిట్ చేయడానికి వెళ్లిన రిన్షద్ అనే వ్యక్తిపై ఇద్దరు దుండగులు తుపాకీతో కాల్పులు జరిపారు. ఈ ఘటనలో రిన్షద్ కాలికి బుల్లెట్ తగలడంతో గాయపడ్డారు. అనంతరం దుండగులు.. బాధితుడి స్కూటీపైనే నగదుతో ఉడాయించారు.
ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి.. సీసీటీవీ ఫుటేజీ ఆధారంగా దుండగులను పట్టుకునేందుకు ప్రయత్నాలు చేపట్టారు. సీసీటీవీ దృశ్యాల ఆధారంగా.. దుండగులు స్కూటీపై కాచిగూడ వైపు వెళ్లినట్లు పోలీసులు గుర్తించారు. అయితే నిందితులు ఘటన జరిగిన రోజంతా పలు ఆటోలు మారుతూ సిటీలోనే తిరుగుతూ టైంపాస్ చేసినట్లు పోలీసులు భావిస్తున్నారు. ఆ రోజు హైదరాబాద్ నుంచి బయటకు వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకున్నట్లు తెలుస్తోంది. కాచిగూడ రైల్వే స్టేషన్ వద్ద స్కూటీని వదిలేసి, స్టేషన్ లోపలికి వెళ్లినట్టు నటించిన దుండగులు.. పోలీసులను తప్పుదోవ పట్టించారు. రైలు ఎక్కి పారిపోయారని ఊహించేలా దారి మళ్లించి ఉడాయించారు.
నిందితులు రైల్వే స్టేషన్ లోపలికి వెళ్లకుండా సమీపంలోని ఓ డీమార్ట్ వద్ద దుస్తులు మార్చుకుని మరో వేషంలో బయటకు వచ్చినట్లు పోలీసుల ప్రాథమిక విచారణలో బయటపడింది. అక్కడి నుంచి ఆటో తీసుకుని చాంద్రాయణగుట్ట వైపు వెళ్లారు. ఘటన జరిగిన వెంటనే ట్రైన్‌లో వెళితే పట్టుబడతామని ఊహించిన నిందితులు.. ప్లాన్ మార్చుకున్నట్లు తెలుస్తోంది. ఒకరోజు గడిచాక సిటీ వదిలి నార్త్ స్టేట్స్‌కు వెళ్లి ఉంటారని పోలీసులు అనుమానిస్తున్నారు. నిందితుల కోసం ప్రత్యేక బృందాలు గాలింపు చర్యలు చేపట్టాయి. నెట్‌వర్క్ డేటా, సీసీటీవీ కెమెరాల ఆధారంగా దర్యాప్తు కొనసాగిస్తున్నారు. నిందితులను త్వరలోనే పట్టుకుంటామని పోలీసులు స్పష్టం చేశారు. దుండగుల కాల్పుల్లో గాయపడిన బాధితుడు రిన్షద్.. ప్రస్తుతం ఉస్మానియా ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు.





# దర్శకుడు శంకర్ కు కేటీఆర్ ఓదార్పు

**జర్నలిస్ట్ డైరీ,హైదరాబాద్:**

ప్రముఖ సినీ దర్శకుడు ఎన్.శంకర్ మాతృమూర్తి నిమ్మల సక్కుబాయమ్మ గత వారం అనారోగ్యంతో కన్నుమూశారు. ఈ విషయం తెలిసిన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సోమవారం సక్కుబాయమ్మ చిత్రపటానికి నివాళులు అర్పించి, సినీ దర్శకుడు ఎన్. శంకర్ కుటుంబసభ్యులను పరామర్శించారు.



# ప్రధాని మోడీతో మాట్లాడిన ట్రంప్.. యూఎస్ రాయబారి ఆసక్తికర పోస్ట్..

- **మోడీతో మాట్లాడిన ట్రంప్..**
- **"స్టే ట్యూన్డ్" అంటూ యూఎస్ రాయబారి ట్వీట్..**

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, భారత ప్రధాని నరేంద్రమోడీతో ఈరోజు(సోమవారం) ఫోన్‌లో మాట్లాడినట్లు భారత్‌లోని అమెరికా రాయబారి సెర్జియో గోర్ వెల్లడించారు. ఈ విషయాన్ని ఆయన సోషల్ మీడియా వేదికగా ప్రకటించారు. ట్విట్టర్ పోస్టులో "స్టే ట్యూన్డ్" అంటూ ఆసక్తికర వ్యాఖ్య చేశారు. అయితే, ఇరువురు నేతలు ఏ విషయంపై మాట్లాడారనే వివరాలను ఆయన వెల్లడించలేదు. అయితే, భారత్అమెరికా మధ్య కీలక వాణిజ్య ఒప్పందం త్వరలో ప్రకటించే అవకాశం ఉన్నట్లు ఊహాగానాలు వ్యక్తమవుతున్నాయి.

ట్రంప్ భారత్‌పై 50 శాతం సుంకాలు విధించిన తర్వాత రెండు దేశాల మధ్య వాణిజ్య సంబంధాల్లో అనిశ్చితి ఏర్పడింది. కేంద్ర బడ్జెట్ 2026లో కూడా ఈ టారిఫ్‌లను ఎదుర్కొనే చర్యల్ని పొందుపరిచారు. భారత్ తన ఉత్పత్తుల కోసం ఇతర మార్కెట్లను చూసుకుంటోంది. ఇటీవల యురోపియన్ యూనియన్‌భారత్ మధ్య స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం (ఎఫ్‌టీఏ) కుదిరింది. చివరిసారిగా డిసెంబర్ 2025లో ఇరువురు నేతలు మాట్లాడారు.

తాజాగా ప్రధాని మోడీ కూడా ఎక్స్‌లో స్పందిస్తూ.. ఈ చర్చ సానుకూలంగా సాగిందని అభివర్ణించారు. మరోవైపు రాయబారి "స్టే ట్యూన్డ్" అని వ్యాఖ్యలో రెండు దేశాల మధ్య కీలక ప్రకటన వెలువడే అవకాశం ఉందని తెలుస్తోంది. అమెరికా రాయబారి పోస్ట్ చేసిన కొద్దిసేపటికే ట్రంప్ కూడా తన ట్రూత్ సోషల్ వేదికగా ప్రధాని మోడీ ఫోటో ఉన్న పోస్టును షేర్ చేశారు. ఈ పోస్టులో ఎలాంటి వ్యాఖ్యలు లేకపోయినా, ఇండియా టుడే మ్యాగజైన్ "న్యూస్‌మేకర్స్ ఆఫ్ ఆ ఇయర్ 2025" కవర్ పేజీని షేర్ చేశారు. ఈ కవర్ పేజీపై మోడీ, ట్రంప్ ఫోటోలు ఉన్నాయి.

# ఎయిర్ ఇండియాకు తప్పిన భారీ ప్రమాదం.. ఇంధన స్విచ్ "రన్" నుంచి "కట్ ఆఫ్"కి మార్పు..

- **ఎయిర్ ఇండియాకు తప్పిన భారీ ప్రమాదం..**
- **ఫ్యూయల్ కంట్రోల్ స్విచ్‌లలో సమస్య..**
- **రన్ నుంచి కట్ ఆఫ్‌కు మారిన వైనం..**
- **అహ్మదాబాద్ ప్రమాదంలో కూడా ఇదే పరిస్థితి..**

ఎయిర్ ఇండియాకు చెందిన బోయింగ్ 787 డ్రీమ్‌లైనర్ విమానానికి పెను ప్రమాదం తప్పింది. విమానం ఇంధన స్విచ్‌లలో సాంకేతిక సమస్య తలెత్తిన నేపథ్యంలో దానిని గ్రౌండ్ చేశారు. ఇంజన్ స్టార్ట్ చేసే సమయంలో ఎడమ ఇంజన్‌కు సంబంధించిన ఇంధన స్విచ్ "రన్" పొజిషన్‌లో నిలువకుండా రెండుసలార్ "కట్ ఆఫ్"కి మారిందని ఎయిర్ ఇండియా ప్రతినిధి చెప్పారు.

AI 132 ఫ్లైట్ లండన్ హిత్రో విమానాశ్రయం నుంచి బెంగళూర్ రావాల్సి ఉంది. పైలట్ లేవనెత్తిన సమస్యను అవ్యవసర ప్రాతిపదికన పరిశీలిస్తున్నామని ఎయిర్ ఇండియా చెప్పింది. ఈ అంశాన్ని డైరెక్టర్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్(DGCA) తెలియజేశారు. ఇంతకుముందు, డీజీసీఏ ఆదేశాల మేరకు ఎయిర్ ఇండియా తన ఫ్లీట్‌లో ఉన్న అన్ని ఎయిర్ ఇండియా బోయింగ్ 787 విమానాల్లో ఫ్యూయల్ కంట్రోల్ స్విచ్‌లను తనిఖీ చేయాలని ఆదేశించింది. ఆ సమయంలో లోపాలు లేవని సంస్థ వెల్లడించింది.

జూలై 2025లో అహ్మదాబాద్ లో జరిగిన ఎయిర్ ఇండియా డ్రీమ్ లైనర్ ప్రమాదం తర్వాత ప్రాథమిక నివేదికలో టేక్ ఆఫ్ అయిన కొన్ని క్షణాల్లో ఇంజన్ల ఫ్యూయల్ కంట్రోల్ స్విచ్‌లు తాత్కాలికంగా ఆఫ్ చేయబడినట్లు, దీంతోనే ఇంజన్లకు అందాల్సిన శక్తి తగ్గిందని వెల్లడైంది. ఫలితంగా టేకాఫ్ అయిన క్షణాల్లోనే విమానం కుప్పకూలింది. ఈ ప్రమాదంలో 260 మంది మరణించారు.

**ఫ్యూయల్ కంట్రోల్ స్విచ్‌లు:**

ఇంధన నియంత్రన స్విచ్‌లు విమాన ఇంజన్లకు ఇంధన సరఫరాను నియంత్రిస్తాయి. సాధారణంగా విమానం నేలపై ఉన్నప్పుడు ఇంజన్ స్టార్ట్ లేదా షట్‌డౌన్ చేయడానికి పనిచేస్తాయి. విమానంలో ఇంజన్ లోపం తలెత్తినప్పుడు మాన్యువల్‌గా ఆపడానికి లేదా మళ్లీ స్టార్ట్ చేయడానికి వీటిని ఉపయోగిస్తారు.

బోయింగ్ 787లోని రెండు ఫ్యూయల్ స్విచ్‌లు థ్రస్ట్ లివర్ కింద ఉంటాయి. రన్ నుంచి కట్ ఆఫ్‌కు మార్చాలంటే పైలట్ ముందుగా స్విచ్‌ను పైకి లాగి, ఆ తర్వాత దాని స్థానాన్ని మార్చాలి. అహ్మదాబాద్ ప్రమాదంలో టేకాఫ్ అయిన వెంటనే ఇంజన్ స్విచ్‌లు ఒక సెకన్ వ్యవధిలో వరసగా రన్ నుంచి కట్‌ఆఫ్‌గా మారినట్లు ఫ్లైట్ రికార్డర్ వెల్లడించింది. కాక్‌పిట్‌లో ఒక పైలట్ "నువ్వు ఫ్యూయల్ ఎందుకు కట్ చేశావు..?" అని అడగగా, మరొకరు "నేను చేయలేదు" అని సమాధానం ఇచ్చారు.



### "200 బిలియన్ డాలర్ల 'యూఎస్ ట్రెజరీ క్లియర్

# 'ట్రంప్ వార్నింగ్ కు మోదీ మాస్టర్ స్ట్రోక్.



ఇటీవలి కాలంలో ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో చోటు చేసుకుంటున్న మార్పులు భారత్ వంటి అభివృద్ధి చెందుతున్న దేశాలను కీలక నిర్ణయాల ముందు నిలబెట్టాయి. ముఖ్యంగా అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తీసుకుంటున్న రక్షణాత్మక వాణిజ్య విధానాలు, టారిఫ్ హెచ్చరికలు, డాలర్ ఆధిపత్యంపై ఆయన చేసే రాజకీయ వ్యాఖ్యలు ప్రపంచ మార్కెట్లలో అనిశ్చితిని పెంచాయి. ఈ నేపథ్యంలో భారత ప్రభుత్వం, భారత రిజర్వ్ బ్యాంక్ కలిసి అమెరికా ట్రెజరీ బాండ్లలో ఉన్న పెట్టుబడులను సుమారు 200 బిలియన్ డాలర్ల స్థాయికి తగ్గించడం ఒక కీలక ఆర్థిక చర్యగా మారింది. దీనిని కొందరు మోదీ ప్రభుత్వ "మాస్టర్ స్ట్రోక్"గా కొనియాడుతుంటే, మరికొందరు దీన్ని జాగ్రత్తగా తీసుకున్న రిస్క్ మేనేజ్‌మెంట్ చర్యగా చూస్తున్నారు.

ఇంతకాలం వరకు అమెరికా ట్రెజరీ బాండ్లు ప్రపంచంలోనే అత్యంత సురక్షిత పెట్టుబడులుగా భావించబడ్డాయి. డాలర్ ప్రపంచ రిజర్వ్ కరెన్సీగా ఉండటంతో, చాలా దేశాలు తమ విదేశీ మారక నిల్వల్లో పెద్ద భాగాన్ని అమెరికా బాండ్లలో పెట్టుబడి పెట్టాయి. భారత్ కూడా ఇదే దారిని అనుసరించింది. కానీ ట్రంప్ అధ్యక్షత్వంలో అమెరికా విధానాలు ఎక్కువగా రాజకీయ స్వార్థంతో నడుస్తున్నాయనే భావన బలపడింది. "అమెరికా ఫస్ట్" అనే నినాదంతో వాణిజ్య ఒప్పందాలపై ఒత్తిడి, టారిఫ్ యుద్ధాల హెచ్చరికలు, బ్రిక్స్ దేశాలపై డాలర్‌కు వ్యతిరేకంగా కుట్ర చేస్తున్నారనే ఆరోపణలు, ఇవన్నీ డాలర్ ఆధారిత ఆస్తులపై ఆధారపడటంలో ఉన్న ప్రమాదాలను స్పష్టంగా చూపించాయి.

ఈ పరిస్థితుల్లో భారత్ తన విదేశీ మారక నిల్వల వ్యూహాన్ని కొంత మార్చడం సహజమే. అమెరికా ట్రెజరీ బాండ్లను పూర్తిగా వదిలేయకుండా, వాటి వాటాను తగ్గించి ఇతర ఆస్తులవైపు మొగ్గు చూపడం ఒక రకమైన జాగ్రత్త చర్య. బంగారం, ఇతర కరెన్సీలు, ప్రాంతీయ వాణిజ్య ఒప్పందాలు, ఇవన్నీ కలిపి భారత్ తన ఆర్థిక భద్రతను విస్తృతంగా చూడాలనుకుంటున్నదని సూచిస్తున్నాయి. డాలర్ ఒక్కటే ఆధారం కాకుండా, రిస్క్‌ను విభజించడం ఈ నిర్ణయంలోని ప్రధాన ఉద్దేశ్యంగా కనిపిస్తోంది.

అయితే, ఈ చర్యను పూర్తిగా రాజకీయ విజయం లేదా ట్రంప్‌కు ఇచ్చిన హెచ్చరికగా మాత్రమే చూడడం సరైనది కాదు. ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో ఏ దేశమైనా ఒకే ఆస్తిపై ఆధారపడటం ప్రమాదకరం. అమెరికా ట్రెజరీ బాండ్లలో పెట్టుబడి తగ్గించడం వల్ల భారత్‌కు కొంతమేర స్వతంత్రత లభించినా, అదే సమయంలో కొన్ని ప్రశ్నలు కూడా తలెత్తుతున్నాయి. డాలర్ బలహీనపడితే లేదా అమెరికా ఆర్థిక వ్యవస్థలో తీవ్ర ఒడిదుడుకులు వస్తే, భారత్ తీసుకున్న ఈ నిర్ణయం ఉపయోగపడుతుంది. కానీ డాలర్ ఇంకా బలంగా కొనసాగితే, ట్రెజరీ బాండ్లు మళ్లీ సురక్షిత ఆశ్రయంగా మారితే, భారత్‌కు తక్షణ లాభం తక్కువగానే ఉండవచ్చు.

ట్రంప్ హెచ్చరికల విషయానికి వస్తే, అవి ఎక్కువగా రాజకీయ ఒత్తిడిగా కనిపిస్తున్నాయి. టారిఫ్‌లు విధించడం ద్వారా అమెరికా తన వాణిజ్య లోటును తగ్గించగలదన్న వాదనకు ఆర్థిక నిపుణులు పూర్తిగా మద్దతు ఇవ్వడం లేదు. టారిఫ్‌ల వల్ల తక్షణ ఆదాయం రావొచ్చు కానీ దీర్ఘకాలంలో అవి వినియోగదారులపై భారాన్ని మోపుతాయి, మార్కెట్లలో అస్థిరతను పెంచుతాయి. ఈ నేపథ్యంలో భారత్ వంటి దేశాలు ముందుగానే తమ ఆర్థిక వ్యూహాలను సర్దుబాటు చేసుకోవడం సహజమే.

భారత నిర్ణయంపై మరో విమర్శ కూడా ఉంది. అమెరికా ట్రెజరీ బాండ్లు తగ్గించడం వల్ల రూపాయి మారక విలువపై, దేశీయ ద్రవ్యోల్బణంపై ప్రభావం పడే అవకాశం ఉంది. ఈ ప్రభావాలు సాధారణ ప్రజలకు నేరుగా కనిపించకపోయినా, ధరల పెరుగుదల, పెట్టుబడుల ప్రవాహంలో మార్పులు వంటి రూపాల్లో క్రమంగా బయటపడతాయి. కాబట్టి ఈ నిర్ణయాన్ని పూర్తిగా విజయంగా ప్రకటించేముందు, దాని సామాజిక, ఆర్థిక ప్రభావాలను కూడా పరిగణనలోకి తీసుకోవాలి.

ఇంకొక ముఖ్యమైన అంశం భారత్-అమెరికా సంబంధాలు. ఆర్థిక నిర్ణయాలు రాజకీయ సంబంధాలపై ప్రభావం చూపుతాయి. ట్రెజరీ బాండ్లలో పెట్టుబడులు తగ్గించడం ఒక ఆర్థిక సంకేతం మాత్రమే అయినా, దీన్ని రాజకీయ సందేశంగా కూడా అర్థం చేసుకునే అవకాశం ఉంది. అయితే భారత్ ఇప్పటికీ అమెరికాతో వ్యూహాత్మక భాగస్వామిగా కొనసాగుతూనే ఉంది. రక్షణ, సాంకేతికత, వాణిజ్యం వంటి రంగాల్లో సహకారం కొనసాగుతోంది. కాబట్టి ఈ నిర్ణయాన్ని విభేదాల సంకేతంగా కాకుండా, స్వతంత్ర ఆర్థిక ఆలోచనగా చూడటం సరైనదిగా ఉంటుంది.

మొత్తానికి, 200 బిలియన్ డాలర్ల అమెరికా ట్రెజరీ క్లియర్‌ను మోదీ ప్రభుత్వ "మాస్టర్ స్ట్రోక్"గా పిలవాలా లేదా అన్నది దృష్టికోణంపై ఆధారపడి ఉంటుంది. ఇది ఒక ధైర్యమైన రాజకీయ ప్రతిస్పందనగా కాకుండా, మారుతున్న ప్రపంచ పరిస్థితుల్లో తీసుకున్న ఒక జాగ్రత్త చర్యగా చూస్తే ఎక్కువ అర్థవంతంగా ఉంటుంది. ప్రపంచ ఆర్థిక వ్యవస్థ వేగంగా మారుతున్న ఈ కాలంలో, భారత్ తన ప్రయోజనాలను కాపాడుకోవడానికి రిస్క్‌ను విభజిస్తూ ముందుకు సాగుతోంది. ఈ వ్యూహం దీర్ఘకాలంలో ఎంతవరకు ఫలిస్తుంది అన్నది భవిష్యత్తే చెప్పాలి. కానీ ఒక విషయం మాత్రం స్పష్టం — భారత్ ఇకపై ఆర్థిక నిర్ణయాల్లో కూడా పూర్తిగా ఆధారపడే దేశంగా కాకుండా, తన స్వంత దారిని అన్వేషిస్తున్న దేశంగా కనిపిస్తోంది.

డాక్టర్ కోలాహలం రామ్ కిశోర్.
9849328496.



# చెరువులో పడి ఇద్దరు బాలుర దుర్మరణం

**జర్నలిస్ట్ డైరీ,మహేశ్వరం:**
మహేశ్వరం మండల కేంద్రంలోని కేసీ తండాలో ఇద్దరు బాలురు సమీపంలోని కొత్వాల్ చెరువులో పడి ప్రాణాలు కోల్పోయారు. కేసీ తండాకు చెందిన జటావత్ రిషి, బద్రీనాథ్ అనే ఇద్దరు బాలురు ఆటలాడుకుంటూ చెరువు సమీపానికి వెళ్లారు. అక్కడ ప్రమాదవశాత్తు చెరువులో పడిపోయారు. వారి కుటుంబ సభ్యులు, స్థానికులు ఇచ్చిన సమాచారంతో వెంటనే పోలీసులు, రెస్క్యూ టీమ్ సంఘటన స్థలానికి చేరుకున్నారు.
చెరువులో గాలింపు చర్యలు చేపట్టిన బృందం కొద్దిసేపటికే ఇద్దరి మృతదేహాలను వెలికితీసింది. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆస్పత్రికి తరలించారు. ఈ దుర్ఘటనతో కేసీ తండా ప్రాంతంలో విషాద ఛాయలు అలముకున్నాయి. చిన్నారుల మరణంతో తల్లిదండ్రులు, బంధువులు శోకసంద్రంలో మునిగిపోయారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.



# రక్షణ రంగానికి భారీ నిధులు

**జర్నలిస్ట్ డైరీ,ఇంటర్నెట్ డెస్క్ :**
కేంద్ర ప్రభుత్వం
బడ్జెట్‌లో ఈసారి రక్షణ శాఖకు భారీగా రూ.7,84,678 కోట్లు కేటాయించింది. దేశ రక్షణను మరింత బలోపేతం చేయాల్సిన అవసరాన్ని గుర్తించిన కేంద్రం ఈ సారి నిధులు బాగా కేటాయించింది.
రక్షణ శాఖకు గత సంవత్సరం కేటాయించిన 6.81 లక్షల కోట్లతో పోలిస్తే ఈసారి కేటాయించిన మొత్తం 15శాతం ఎక్కువ. 202627లో కేంద్ర ప్రభుత్వం చేసే ఖర్చులో సుమారు 15 శాతం రక్షణ వ్యయమే. ఇతర శాఖలన్నింటి కంటే అత్యధికం ఇది. కాగా.. ఈసారి రక్షణ శాఖకు కేటాయించిన రూ.7.85లక్షల కోట్లలో రెవెన్యూ వ్యయం రూ.3.65లక్షల కోట్లు కాగా.. 'ఆపరేషన్ సిందూర్' తర్వాత పరిస్థితులను దృష్టిలో పెట్టుకుని సైన్యం తక్షణ అవసరాల కోసం, యుద్ధ సన్నద్ధత కోసం మూలధన వ్యయాన్ని రూ.2.19లక్షల కోట్లుగా పేర్కొన్నారు.
గత ఏడాది రక్షణ బడ్జెట్‌లో మూలధన వ్యయానికి కేటాయించిన మొత్తం తో పోలిస్తే ఇది ఏకంగా 24శాతం అధికం. ఇందులో రూ.63,733 కోట్లు విమానాలు , ఏరో ఇంజన్ల కొనుగోలు కోసం ఖర్చుచేయనున్నారు. రూ.25,023 కోట్లు నౌకల కోసం కేటాయించారు. రూ.2,19,306 కోట్లలో.. రూ.1.85 లక్షల కోట్లు కొత్త ఆయుధాల కొనుగోలుకు.. అందులోనూ రూ.1.39లక్షల కోట్లు 'భారత్‌లో తయారీ' విధానంలో భాగంగా భారతీయ కంపెనీల నుంచి (ప్రైవేటుతో సహా) కొనుగోలు చేయడానికి కేటాయించారు.
మాజీ సైనికుల పింఛన్ల కోసం రూ.1.71 లక్షలు కేటాయించిన కేంద్రం, వారికి, వారికుటుంబాలకు నాణ్యమైన వైద్యం అందించాలని నిర్ణయించింది.



# సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన పద్మ విభూషణ్ నోరి దత్తాత్రేయుడు.. ఆత్మీయ సన్మానం

**జర్నలిస్ట్ డైరీ, హైదరాబాద్:**
ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన క్యాన్సర్ వైద్య నిపుణులు డాక్టర్ నోరి దత్తాత్రేయుడు ఇవాళ సీఎం రేవంత్ రెడ్డి ని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఇటీవలే కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన ప్రతిష్ఠాత్మక పద్మభూషణ్ పురస్కారానికి డాక్టర్ నోరి ఎంపికైన నేపథ్యంలో ఈ భేటీ ప్రాధాన్యత సంతరించుకుంది. వైద్య రంగంలో, ముఖ్యంగా క్యాన్సర్ చికిత్సలో డాక్టర్ నోరి దత్తాత్రేయుడు అందిస్తున్న అసమానమైన సేవలను సీఎం కొనియాడారు.
పద్మభూషణ్ వంటి ఉన్నత పురస్కారం లభించడం తెలుగు జాతికి గర్వకారణమని, ఆయన సేవలు తెలంగాణ ప్రజలకు మరింత చేరువ కావాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి గారు దత్తాత్రేయుడును శాలువాతో సత్కరించి, శుభాకాంక్షలు తెలియజేశారు. ఆయన వెంటనే ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కే.రామకృష్ణా రావు, డీజీపీ శివధర్ రెడ్డి, తదితరులు ఉన్నారు. తెలంగాణను ఆరోగ్యవంతమైన రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం చేపడుతున్న 'తెలంగాణ రైజింగ్' విజన్‌లో భాగంగా, క్యాన్సర్ నివారణ, చికిత్సపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది. ప్రభుత్వ సలహాదారుగా డాక్టర్ నోరి దత్తాత్రేయుడు అందిస్తున్న సూచనలు రాష్ట్రంలోని వైద్య మౌలిక సదుపాయాలను మెరుగుపరచడానికి ఎంతగానో దోహదపడుతున్నాయని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు.

# హార్వర్డ్ యూనివర్సిటీలో రైజింగ్ తెలంగాణ విజన్‌ను చెప్పారు : కేటీఆర్‌పై కాంగ్రెస్ ఎమ్మెల్సీ కౌంటర్

సీఎం రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చేసిన వ్యాఖ్యలకు కాంగ్రెస్ ఎమ్మెల్సీ బల్మూర్ వెంకట్ కౌంటర్ ఇచ్చారు. విద్యకు, క్రీడలకు ప్రాధాన్యమిచ్చే రేవంత్ రెడ్డి విద్యార్థులకు, యువతకు ఆదర్శమని, ఏ వయసులోనైనా కొత్తది నేర్చుకోవాలి, చదువుకోవాలంటూ హార్వర్డ్ యూనివర్సిటీ వేదికగా సీఎం మెసేజ్ ఇచ్చే ప్రయత్నం చేస్తే దానిపై కూడా హేళనగా మాట్లాడటం, కేటీఆర్ దిగజారుడుతనానికి నిదర్శనమని ఆయన మండిపడ్డారు. సోమవారం మీడియాతో బల్మూర్ వెంకట్ మాట్లాడుతూ, హార్వర్డ్ యూనివర్సిటీలో రైజింగ్ తెలంగాణ విజన్‌ను చెప్పి.. అక్కడి మన విద్యార్థులను ఆకట్టుకున్నారని, పదేళ్ల మీరు విదేశాల్లో తిరిగి ఒరగబెట్టింది ఏంటో తెలంగాణ ప్రజలందరికీ తెలుసని విమర్శించారు.
సిట్ విచారణకు మాజీ సీఎం కేసీఆర్‌ను పిలిస్తే తెలంగాణ అస్థిత్వాన్ని ముట్టినట్లు అని మాట్లాడిన కేటీఆర్, పదేళ్లు అధికారం ఇస్తే తెలంగాణ అస్థిత్వాన్ని దెబ్బతీసి, రాష్ట్రాని దివాళా తీయించిన రాబందులు మీరు కాదా అని బల్మూర్ వెంకట్ నిలదీశారు. తెలంగాణలోని విద్యార్థులకు, యువతకు స్ఫూర్తి నిచ్చేలా సీఎం కార్యక్రమాలు చేస్తుంటే అభినందించాల్సింది పోయి ఆరోపణలు చేయడం సిగ్గుచేటని ఆయన ఫైర్ అయ్యారు. ఇకనైనా మీ బుద్ధి మార్చుకోకపోతే.. ప్రజలు మీకు మరోసారి సరైన గుణపాఠం చెబుతారని ఆయన మండిపడ్డారు.






# ఏప్రిల్ 2 నుంచి జేఈఈ మెయిన్

**జర్నలిస్ట్ డైరీ, హైదరాబాద్:**
దేశవ్యాప్తంగా ఎన్ఐటీల్లో బీటెక్/ బీఆర్క్ సీట్ల భర్తీకి జేఈఈ మెయిన్ 2026 ఫైనల్ ఎగ్జామ్స్ ఏప్రిల్ 2 నుంచి 9వ తేదీ వరకు జరగనున్నాయి. ఈ మేరకు పరీక్షల షెడ్యూళ్లను నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ సోమవారం విడుదల చేసింది. ఈ పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థులు అధికారిక వెబ్‌సైట్ లో దరఖాస్తు చేసుకోవాలని సూచించింది.
సెషన్2 ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ ఇప్పటికే ప్రారంభమవగా.. చివరి తేదీగా ఫిబ్రవరి 25 ప్రకటించారు. ఆ రోజున రాత్రి 9 గంటల వరకు రిజిస్ట్రేషన్ చేసుకునే అవకాశం కల్పించారు. అదే రోజున రాత్రి 11:50 గంటల వరకు ఆన్‌లైన్ పేమెంట్ చేసేందుకు అవకాశం కల్పించారు. ఫీజు చెల్లించకుండా అప్లికేషన్ ప్రాసెస్ పూర్తిచేయలేరు.
ఇకపోతే జేఈఈ మెయిన్ 2026 సెషన్ 2 పరీక్ష ఏప్రిల్ 2 నుండి ఏప్రిల్ 9 వరకు ప్రతిరోజూ రెండు షిఫ్టులలో నిర్వహిస్తారు. ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు, మధ్యాహ్నం 3 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు పరీక్షలు నిర్వహించనున్నారు. ఈ పరీక్షలను తెలుగు, ఇంగ్లీష్ సహా మొత్తం 13 భాషల్లో నిర్వహిస్తారు.



# రైల్వేల ఆదాయం పడిపోయింది ...

**జర్నలిస్ట్ డైరీ ఇంటర్నెట్ డెస్క్ :**
రైల్వే శాఖ ఆదాయం గత ఏడాది తో పోలిస్తే 12 వేల కోట్ల కు పైగా పడిపోయింది.
202526లో ప్రయాణికుల నుంచి రూ.92,800కోట్ల ఆదా యం, సరకు రవాణా నుంచి రూ.1,88,000కోట్ల ఆదాయం వస్తుందని ఆశించినప్పటికీ.. అది వరుసగా రూ.80 వేల కోట్లకు, రూ.1,78,457 కోట్లకు పరిమితమైందని రైల్వే శాఖ
బడ్జెట్ వివరాలు తెలిపాయి. ఏసీ త్రీ టైర్ టికెట్ల అమ్మకాల నుంచి రూ.37,115 కోట్ల ఆదాయం వస్తుందని ఆశించగా.. రూ.27,262 కోట్లు మాత్రమే రావటం గమనార్హం.
బడ్జెట్‌లో రైల్వేలకు పెట్టుబడి వ్యయం కింద రూ.2,77,830 కోట్లు కేటాయించారు. 2025 26 ఆర్థిక సంవత్సరంలో కేటాయించిన రూ.2,52,000కోట్లకన్నా ఈసారి 10.25 శాతం నిధుల్ని అదనంగా ఇచ్చారు. రైల్వేల చరిత్రలోనే ఇది అతి భారీ కేటాయింపు. వీటిని ప్రధానంగా కొత్త లైన్ల నిర్మాణం, పాత లైన్ల విస్తరణ, ఇంజిన్లు, కోచ్‌ల తయారీ, టెలికాం, సిగ్నలింగ్ వ్యవస్థలకు ఉపయోగించనున్నారు. ఈ నిధులతోపాటు అదనపు బడ్జెట్ వనరుల కింద రైల్వేశాఖకు మరో రూ.15 వేల కోట్లు ప్రభుత్వం అందించనుంది. కాగా, 202425లో రైల్వే శాఖ రూ.3,35,757 కోట్లను అర్జించగా రూ.3,32,440 కోట్లు వ్యయం చేసింది. నికర మిగులు రూ.3,317 కోట్లు. 202526లో ఆదాయం రూ.3,85,733 కోట్లు, ఖర్చులు రూ.3,82,186 కోట్లు, మిగులు రూ.3,547 కోట్లు ఉంటుందని బడ్జెట్ అంచనా వేసింది. మిగులు గత ఏడాది కన్నా రూ.230 కోట్లు మాత్రమే అధికంగా ఉండటం గమనార్హం.




# చిత్తడి నేలల సంరక్షణకు ప్రభుత్వం చర్యలు.. పీసీసీఎఫ్ డాక్టర్ సి.సువర్ణ

- **చిత్తడి నేలల సంరక్షణకు ప్రభుత్వం చర్యలు.. పీసీసీఎఫ్ డాక్టర్ సి.సువర్ణ**

**జర్నలిస్ట్ డైరీ, హైదరాబాద్:**
చిత్తడి నేలల పరిరక్షణకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, వీటి సంరక్షణలో స్థానిక ప్రజల అనుభవాలు, సంప్రదాయ జ్ఞానం కీలకమని అటవీ దళాల ముఖ్య సంరక్షణాధికారి (PCCF) డాక్టర్ సి. సువర్ణ అన్నారు. ప్రపంచ చిత్తడి నేలల దినోత్సవాన్ని పురస్కరించుకుని అరణ్య భవన్‌లో అటవీ శాఖ అధికారులతో ఇవాళ సమీక్షా సమావేశం నిర్వహించారు. డాక్టర్ సి.సువర్ణ అధ్యక్షతన జరిగిన భేటీలో చిత్తడి నేలల సంరక్షణపై విస్తృతంగా చర్చించారు. ఈ సందర్భంగా సువర్ణ మాట్లాడుతూ.. చిత్తడి నేలల సంరక్షణలో స్థానిక ప్రజల అనుభవాలు, తరతరాలుగా వస్తున్న సంప్రదాయ జ్ఞానం కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. ప్రజల జీవన విధానాలు, సాంస్కృతిక ఆచారాలతో చిత్తడి నేలలు విడదీయరాని బంధాన్ని కలిగి ఉన్నాయని పేర్కొన్నారు. నీటిని సహజంగా శుద్ధి చేయడం, భూగర్భ జలాలను పెంపొందించడం, వాతావరణ మార్పుల ప్రభావాన్ని తగ్గించడంలో చిత్తడి నేలల పాత్ర కీలకమని అధికారులు వివరించారు. అడవుల కంటే ఎక్కువగా కార్బన్‌ను ఇవి నిల్వ చేయగలవని, తద్వారా గ్లోబల్ వార్మింగ్ నియంత్రణకు సహకరిస్తున్నాయని తెలిపారు. జీవ వైవిధ్యానికి కేంద్రాలుగా ఉండే చిత్తడి నేలలు పక్షులు, చేపలు, ఇతర జీవజాతులకు ప్రధాన ఆవాసాలుగా ఉన్నాయన్నారు. చిత్తడి నేలల సంరక్షణ, నిర్వహణ కోసం 2017 నిబంధనల ప్రకారం 'తెలంగాణ రాష్ట్ర చిత్తడి నేలల అథారిటీ' (State Wetland Authority)ని ఏర్పాటు చేసినట్లు అధికారులు తెలిపారు. రాష్ట్ర స్థాయిలో అటవీ శాఖ మంత్రి చైర్‌పర్సన్‌గా, అటవీ దళాల ముఖ్య సంరక్షణాధికారి సభ్య కార్యదర్శిగా వ్యవహరిస్తుండగా, జిల్లాల్లో కలెక్టర్ల ఆధ్వర్యంలో కమిటీలు పనిచేస్తున్నాయని చెప్పారు. పర్యావరణపరంగా కీలకమైన చిత్తడి నేలలను గుర్తించి, నోటిఫికేషన్ ప్రక్రియ చేపడుతున్నట్లు వెల్లడించారు. మంజీరా, పాఖాల్, పోచారం, కిన్నెరసాని వంటి ప్రాంతాలను అంతర్జాతీయ స్థాయి రాంసార్ (Ramsar) స్థలాలుగా గుర్తించే విధంగా ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నట్లు అటవీ శాఖ అధికారులు తెలిపారు. ఈ సమావేశంలో పీసీసీఎఫ్‌లు వినయ్ కుమార్, రత్నాకర్ జౌహరి, సీసీఎఫ్‌లు శరవణన్, క్షితిజ, వైల్డ్‌లైఫ్ ఓఎస్డీ శంకరన్‌తో పాటు ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.



# పాఠశాల ను సందర్శించిన కమిషన్ సభ్యురాలు

**జర్నలిస్ట్ డైరీ, నాగారం:-**
నాగారం డివిజన్ పరిధిలోని రాంపల్లి ఎంపిపిఎస్ పాఠశాలను తెలంగాణ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమీషన్ సభ్యురాలు గోగుల సరిత సోమవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆర్ఆర్ఆర్టిఆర్వి సామాజిక సేవా సంస్థ బృంద సభ్యులు రాంపల్లి పాఠశాలకు సంబంధించిన సమస్యలు, ఇబ్బందులను కమీషన్ సభ్యురాలు దృష్టి కి తీసుకెళ్లారు. పాఠశాల సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తానని ఆమె ఈ సందర్భంగా తెలిపారు.



# కాలనీ సమస్యల పరిష్కారానికి కృషి

**జర్నలిస్ట్ డైరీ, నాగారం:-**
ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఆదేశాల మేరకు కాలనీ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని బిఆర్ఎస్ పార్టీ చర్లపల్లి డివిజన్ అధ్యక్షుడు నేమూరి మహేష్ గౌడ్ అన్నారు. వెంకట్ రెడ్డి నగర్, చిన్న చెర్లపల్లి ప్రాంతాలలో సోమవారం ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిశీలించారు.డ్రైనేజీ సమస్యల పరిష్కారం, అంతర్గత రహదారి అభివృద్ధి,
ఓపెన్ జిమ్ ఏర్పాటు, పార్క్ అభివృద్ధి పనుల పరిశీలించి వాడిని పరిష్కరించేందుకు తనవంతు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో డప్పు గిరి బాబు, కాసుల అనంద్రజ్ గౌడ్, రెడ్డి నాయక్, కోటేశ్ రెడ్డి, కడియాల అనిల్, వినయ్, రామ్, లోనాత్, శివ, కాలనీ అధ్యక్షుడు రాగిరి నర్సింహ, శివా రెడ్డి కృష్ణ ముత్యాలు మురళి, పెంటేష్, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.



# చెన్నకేశవస్వామి గుడిలో షెడ్ నిర్మాణం

**జర్నలిస్ట్ డైరీ, నాగారం:-**
కాప్రాలోని శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి దేవాలయ ప్రాంగణంలో ఆలయ ధర్మకర్తల మండలి ఆధ్వర్యంలో నూతన ఫ్యాబ్రికెటెడ్ షెడ్ నిర్మాణం పనులకు ఆదివారం భూమిపూజ నిర్వహించారు.
ఈ సందర్భంగా శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ పొట్టు బాబురావు మాట్లాడుతూ నూతన శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి ఆలయ అభివృద్ధి మండలి ఏర్పడిన అతి స్వల్పకాలంలో దాతల సహకారంతో పలు ఆలయం అభివృద్ధి పనులు చేపట్టామన్నారు. ఇప్పటికే ఆలయం ఎదురుగా ఫ్యాబ్రికెటెడ్ షెడ్ నిర్మించడం జరిగిందని, ప్రజల సౌకర్యార్థం నూతన పవర్ బోర్ ఏర్పాటు, ఎలక్ట్రికల్ పనులు, విద్యుత్ దీపాలు, ఫ్యానులు, ఆలయ మండపం పై సలారాల నిర్మాణం, ఆలయ ప్రధాన రహదారి పునః నిర్మాణం వంటి అభివృద్ధి పనులు చేపట్టామన్నారు. ఈరోజు ఆలయ ఉత్తర భాగంలో నూతన ఫ్యాబ్రికెటెడ్ షెడ్ నిర్మాణ పనులకు భూమిపూజ జరిగిందని తెలిపారు. ఆలయ అభివృద్ధికి సహకరిస్తున్న ప్రతీ ఒక్క దాతలకు పేరుపేరునా ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి ఆలయ అభివృద్ధి ధర్మకర్తల మండలి సభ్యులు పడమటి మల్లారెడ్డి , పబ్బతి నరేందర్ గౌడ్, ఓర్ల శ్రీధర్ రెడ్డి, ఉప్పల వినోద్, జి సత్యనారాయణ, ఆలయ ప్రధానార్చకులు రవి శర్మ, ఆలయ సిబ్బంది శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.




# పెద్దాపురం సబ్ డివిజన్‌లో సెక్షన్ 30 అమలు

**జర్నలిస్ట్ డైరీ, పెద్దాపురం:**
పెద్దాపురం పోలీస్ సబ్ డివిజన్ పరిధిలో శాంతి భద్రతల పరిరక్షణ దృష్ట్యా సెక్షన్ 30 పోలీస్ యాక్ట్‌ను అమలు చేస్తున్నట్లు డీఎస్పీ డి. శ్రీహరి రాజు తెలిపారు. ఈ సెక్షన్ ఫిబ్రవరి 1నుంచి మార్చి 3 వరకు అమల్లో ఉంటుందని స్పష్టం చేశారు. ఈ ఆదేశాలు పెద్దాపురం సబ్ డివిజన్ పరిధిలోని పెద్దాపురం, సామర్లకోట, జగ్గంపేట, గండేపల్లి, కిర్లంపూడి, ప్రత్తిపాడు, ఏలేశ్వరం, అన్నవరం, రౌతులపూడి, తుని టౌన్, తుని రూరల్, తొండంగి, కోటనందూరు పోలీస్ స్టేషన్ల పరిధిలోని ప్రాంతాలకు వర్తిస్తాయని తెలిపారు. సెక్షన్ 30 అమల్లో ఉన్న సమయంలో ముందస్తు అనుమతి లేకుండా సభలు, సమావేశాలు, ర్యాలీలు, ఊరేగింపులు నిర్వహించడం నిషేధమని డీఎస్పీ తెలిపారు. అటువంటి కార్యక్రమాలు నిర్వహించాలనుకునే వారు తప్పనిసరిగా పెద్దాపురం పోలీస్ సబ్ డివిజన్ కార్యాలయం నుంచి ముందుగా అనుమతి పొందాల్సి ఉంటుందని సూచించారు. ఈ నిబంధనలను అతిక్రమించిన వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని డీఎస్పీ డి. శ్రీహరి రాజు హెచ్చరించారు.

## దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి సి.ఐ.టి.యు నాయకులు




**గూడూరు.**

కేంద్ర ప్రభుత్వం కార్మిక సంస్కరణల పేరుతో తీసుకువచ్చిన కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా ఫిబ్రవరి 12వ తేదీన నిర్వహించనున్న దేశవ్యాపిత సమ్మెలో కార్మికులందరూ ఏకమై సమ్మెను జయప్రదం చేయాలని, కార్మికులు పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను 4 కోడ్ లు గాచేయడం,అలాగే కార్మిక హక్కులను కాలరాస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా ఈ సార్వత్రిక సమ్మె జరుగుతుందని, కనీస వేతనం ఉద్యోగ భద్రత, పని భారం తగ్గింపు, వంటి ప్రధాన డిమాండ్లపై ప్రభుత్వం ఇచ్చిన హామీలపై స్పందించకపోవడం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుండడం చాలా బాధాకరమని సి.ఐ.టి.యు నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికులు ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొని సమ్మెను జయప్రదం చేయాలని సి.ఐ.టి.యు నాయకులు పిలుపునివ్వడం జరిగింది. ఇందులో భాగంగా సోమవారం రోజు నెల్లూరు జిల్లా గూడూరు మండలం పరిధిలోని "నెల్ క్యాస్ట్ ప్రైవేట్ లిమిటెడ్" జగదీష్ ఎస్.ఓ.కి సమ్మె నోటీసు అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో గూడూరు పట్టణ సి.ఐ.టి.యు నాయకులు బి.వి.రమణయ్య,జోగి శివకుమార్,తదితరులు పాల్గొన్నారు.

## ఏడవ అంతర్జాతీయ స్థాయి రోబోటిక్ పోటీలలో మదర్ తెరిసా విద్యార్థుల ప్రతిభ





**పలమనేరు జనవరి 2**

చెన్నె విట్ విశ్వవిద్యాలయం నందు నిర్వహించబడిన ఏడవ అంతర్జాతీయ స్థాయి రోబోటిక్ పోటీలలో మదర్ తెరిసా పాఠశాల తరపున ఆరుగురు విద్యార్థులు పాల్గొనడం జరిగింది. ఇందులో భాగంగా 8వ తరగతి విభాగం నుండి డి. ప్రణితి ప్రథమ బహుమతి ఆర్. సతీష్ రెడ్డి ద్వితీయ బహుమతులు ఎస్. చరణ్, కె చరణ్ కుమార్ తృతీయ బహుమతులు, ఏడవ తరగతి విభాగం నుండిసి. జయశ్రీ ఎం సాయి వీక్షిత రెడ్డి తృతీయ బహుమతులు సాధించడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ డాక్టర్ రవీంద్రబాబు విద్యార్థులను అభినందిస్తూ రాబోయే కాలంలో మరిన్ని బహుమతులు గెలవాలని ప్రోత్సహించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ డాక్టర్ డేవిడ్, బర్క్ మన్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ.... భవిష్యత్తు తరాలలో తమ పాఠశాల టెక్నాలజీ శాస్త్ర రంగంలో విద్యార్థులను ఉత్తముగా తీర్చిదిద్దే విధంగా తమ పాఠశాల అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తుందని తెలిపారు.

## గిరిజన రైతుల రుణాలపై నిరసన.

### గిరిజన సంఘాల నాయకులు.



**నర్సరావు పేట.**

పెదకూరపాడు నియోజకవర్గ బెల్లంకొండ మండలం వెంకటాయపాలెం, మోర్జంపాడుకు చెందిన గిరిజన రైతులకు ఆర్ఓఎఫ్ఆర్ పట్టాలు మంజూరు చేశారు.ఇటీవల జరిగిన జిల్లా సమీక్ష సమావేశాల్లో బ్యాంక్ అధికారులు రుణాలు మంజూరు చేస్తున్నామని చెప్పి బ్యాంకుల వద్దకు వెళుతుంటే రైతులకు మొండి చేయి చూపిస్తున్నారు.గిరిజన సంఘాల నాయకులు సోమవారం ఆరోపించారు. జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు నిరసన కార్యక్రమం చేపట్టారు నాయకులు మాట్లాడుతూ పల్నాడు జిల్లాలో మొత్తం సుమారుగా 3,000 మంది గిరిజన రైతుల పరిస్థితి ఆగమేగోచరంగా ఉందని, బ్యాంకుల చుట్టూ తిరుగుతున్న కనీసం సమాధానం చెప్పడం లేదని నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతులకు తక్షణమే రుణాలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ కృతిక శుక్లాకు వినతి పత్రం అందజేశారు. సంబంధిత బ్యాంక్ అధికారులు, జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారులను పిలిచి వివరాలతో ఫైల్ పెట్టాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు వి.కోట నాయక్, గిరిజన సమాఖ్య రాష్ట్ర సహాయ కార్యదర్శి బి. శ్రీను నాయక్, పిడియం నాయకులు రామారావు, వెంకటేశ్వరరావు, రామకృష్ణ, బి రాంబాబు నాయక్ తో పాటు రైతులు పాల్గొన్నారు.

# అంబటి పై దాడిప్రజా సౌమ్య బద్ధం కాదు..

## మున్సిపల్ చేర్మెన్ లక్ష్మి తులసి

**సత్తెనపల్లి ఫిబ్రవరి 2**

సత్తెనపల్లి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో పల్నాడు జిల్లా మహిళా అధ్యక్షురాలు డా.గీతాహాసంతి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఇప్పుడు జరుగుతున్నటువంటి నీచమైన సంఘటనలు ఘోరాలను మనం చూస్తున్నాం మాజీ ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు మీద మాజీమంత్రి విడదల రజిని మీద నిన్న మాజీ మంత్రి రాంబాబు మీద జరిగిన దాడిని ఖండిస్తున్నాం ఆయన అరెస్టు ప్రజాస్వామ్య వ్యతిరేక చర్య ఆ సంఘటనలో సత్తెనపల్లికి చెందిన టిడిపి మహిళ నాయకురాలు ప్రస్తుత గ్రంథాలయ సంస్థ చైర్మన్ భీమినేని వందనా దేవి చేసిన వ్యాఖ్యలు ప్రజాస్వామ్యంలో సరికాదని ముఖ్యమంత్రి చంద్రబాబుని రాంబాబు అన్న మాటలు అక్కడ జరుగుతున్న సంఘటన సమయంలో ఉద్రేకపూర్వకంగా వచ్చినవి కానీ అలా మాట్లాడ కొడదని నా మాటలు వెనక్కి తీసుకుంటున్నానని మీడియా సమావేశంలో రాంబాబు తెలియజేసారు అయినా అప్పటికి రాంబాబు ని అరెస్టు చేయటం ప్రజాస్వామ్యంలో దుర్మార్గమైన చర్య అని వైయస్ఆర్సీపీ నాయకులు కార్యకర్తలు భయపడి ఇంతటితో ఆగుతారనుకుంటే మీ భ్రమే మా నాయకుడి అడుగుజాడల్లో నడుస్తూ ఏమి జరిగినా ఎదుర్కొంటం రానున్న 2029ఎన్నికలలో లో జగన్మోహన్ రెడ్డి ని ముఖ్యమంత్రిని చేసుకుంటం సత్తెనపల్లి లో గజ్జల సుధీర్ భార్గవ రెడ్డి ని ఎమ్మెల్యేగా గెలిపించుకుంటంఅని తెలియజేశారు.నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు కొనతం స్వాతి మాట్లాడుతూ మాజీ మంత్రి రెండుసార్లు ఎమ్మెల్యే గా గెలిచి న రాంబాబు మీద దాడిని మేము ఖండిస్తున్నామని వారి ఇంటి పై దాడి చేసి కార్లను ఇంటిని తగులు పెట్టడం ప్రజాస్వామ్యంలో మంచిది కాదని తిరుమల తిరుపతి దేవస్థానం లడ్డు ప్రసాదంలో జంతువుల కొవ్వు కలిసిందని ముఖ్యమంత్రి చంద్రబాబు చేసిన వ్యాఖ్యలలో నిజం లేదని సుప్రీంకోర్టు తెలియజేసిన కానీ తప్పుడు ప్రచారాలతో వేయించిన బ్యానర్లను రాంబాబు ఒకరోజు ముందు ఇలా అంటించడం సరికాదని వీటిని తొలగించకపోతే నేనే తొలగిస్తానని చెప్పారు కోర్టు తీర్పు అనుకూలంగా వచ్చినందున వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో పూజలు ముగించుకొని వెళుతుంటే ఆయనపై దాడి చచేయడమే కాకుండా సత్తెనపల్లి నియోజకవర్గానికి చెందిన మహిళ నాయకురాలుజిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ భీమినేని వందనా దేవి రాంబాబు ని లకారంతో సంబోధించి దాడులు చేయడంప్రజాస్వామ్యంబద్ధం కాదు మీ పదవి రెండు సంవత్సరాల మాత్రమే ఉంటుంది గమనించుకో ఫ్రెండ్లీ పాలిటిక్స్ చేయాలి కానీ ఇలా కర్రలతో రాడ్లతో దాడులు చేయడం ప్రజలను భయభ్రాంతులకు గురి చేయడం ప్రజాస్వామ్యంలో మంచిది కాదు వందనదేవి సత్తెనపల్లి లో మీ రాజకీయాలు చెల్లట్లేదు అని గుంటూరు లో ఎమ్మెల్యే గల్లా మాధవి దగ్గర ప్యాకేజీ స్టార్ గా చలామణి అవుతున్నారని గుంటూరులో అందరూ అనుకుంటున్నారు అనివారు అన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ చల్లంచర్ల లక్ష్మి తులసి , పట్టణ మహిళా అధ్యక్షురాలు 12వ వార్డు కౌన్సిలర్ లోకా కళ్యాణి , సీనియర్ నాయకులు భవనం శివమ్మ , బండారు కుమారి తదితరులు పాల్గొన్నారు.




# ఫిబ్రవరి 7న ఎమ్మిగనూరు కు ముఖ్యమంత్రి రాక

- **ఎమ్మిగనూరు మండలం కలుగొట్ల గ్రామంలో సీఎం పర్యటనకు పకడ్బందీగా ఏర్పాట్లు**
- **రాజ ముద్రతో కూడిన పట్టాదారు పాసు పుస్తకాల పంపిణీ కార్యక్రమం నిర్వహణ**
- **జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ.సిరి**

**ఆదోని ఫిబ్రవరి 02**



ఈ నెల 7వ తేదీన ఎమ్మిగనూరు మండలం కలుగొట్ల గ్రామానికి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రానున్న నేపథ్యంలో పకడ్బందీ ఏర్పాట్లు చేస్తున్నామని కలెక్టర్ డాక్టర్ ఏ.సిరి పేర్కొన్నారు. ఈ సందర్భంగాసోమవారం కలుగొట్ల గ్రామంలో కలెక్టర్, జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ , జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్ , ఎమ్మెల్యే డా. జయ నాగేశ్వర రెడ్డి , ఆదోని సబ్ కలెక్టర్ అజయ్ కుమార్ , అలాగే సంబంధిత శాఖల ల అధికారులతో కలిసి సీఎం పర్యటనకు సంబంధించిన హెలిప్యాడ్, ప్రజా వేదిక, రైతులతో ముఖాముఖి కార్యక్రమాల ఏర్పాటుకు అనువైన ప్రదేశాలను పరిశీలించారు.. ఈ సందర్భంగా కలెక్టర్ మీడియా తో మాట్లాడుతూ... ఫిబ్రవరి 7వ తేదీన కలుగొట్ల గ్రామంలో నిర్వహించనున్న పట్టాదారు పాసు పుస్తకాల పంపిణీ కార్యక్రమంలో ముఖ్యమంత్రి పాల్గొననున్నారని అందులో భాగంగా ప్రజా వేదిక కార్యక్రమం, రైతుల పొలాల పరిశీలన, తదితర కార్యక్రమాలు జరగనున్నాయని, కార్యక్రమాలన్నీ ఎటువంటి ఇబ్బందులు లేకుండా సాఫీగా జరిగేలా ఏర్పాట్లు చేస్తున్నామని కలెక్టర్ తెలిపారు.ఈ పర్యటనలో ఎస్పీ విక్రాంత్ పాటిల్ , జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్, ఎమ్మిగనూరు శాసనసభ్యులు డాక్టర్ జయ నాగేశ్వర రెడ్డి, టిడిపి జిల్లా అధ్యక్షులు గుడిసె కృష్ణమ్మ, ఇంచార్జి సబ్ కలెక్టర్ అజయ్ కుమార్ , డిఎంహెచ్వో భాస్కర్ , ఆర్ అండ్ బి ఎస్. ఇ. మహేశ్వర్ రెడ్డి , డి పి ఓ భాస్కర్ , డిఎస్ఓ రాజా రఘువీర్ , ఏ డీ సర్వే మణికన్నన్ , జేడీ అగ్రికల్చర్ వరలక్ష్మి , తహసీల్దార్ శ్రీనివాసులు , మార్కెట్ యార్డ్ చైర్మన్ మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# అంతర్ జిల్లాల గేదెలు దొంగలు పై కేసు నమోదు

- **ముగ్గురు నిందితులు అరెస్ట్, రూ.3 లక్షల యాభైవేల విలువైన 9 గేదెలు, టాటా ఇంట్రా వాహనం రికవరీ**

**పల్నాడు, ఫిబ్రవరి 2.**

అంతర్ జిల్లాల గేదెలు దొంగతనం కేసులో ముగ్గురు నిందితులను జిల్లా ఎస్పీ బి కృష్ణారావు ఉత్తర్వుల మేరకు సత్తెనపల్లి డి.ఎస్పీ హనుమంతరావు పర్యవేక్షణలో ఎస్సై పి. గోపి వారి సిబ్బందితో కలిసి కచ్చితమైన సమాచారంతో అరెస్టు చేసి వారి వద్ద నుండి మూడు లక్షల 50 వేలు విలువైన ఎనిమిది గేదులు ఒక చిన్న దూడను రికవరీ చేసి నేరానికి ఉపయోగించిన టాటా ఏంట్రా వాహనాన్ని సీజ్ చేయడం జరిగిందని పెదకూరపాడు సర్కిల్ సిఐ పి.సురేష్ పత్రికా సమావేశంలో తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు చెడు వ్యసనాలకు అలవాటు పడి విలాసాలకు డబ్బులు అవసరమై వారికి వచ్చే డబ్బులు వారి జలసాలకు సరిపోనందున తక్కువ సమయంలో కష్టపడకుండా ఎక్కువ డబ్బులు సంపాదించాలనే దురాశతో ఫిరంగిపురం, అద్దంకి, రావులపాలెం ,బెల్లంకొండ పోలీస్ స్టేషన్ పరిధిలో గేదెలు దొంగలించి అమ్మడానికి గుంటూరు వెళుతుండగా బెల్లంకొండ అడ్డరోడ్డు వద్ద మధ్యాహ్నం మూడు గంటల సమయంలో ముగ్గురు ముద్దాయిలను ఎస్సె పోలీసు బృందంతో అరెస్టు చేసి కోర్టుకు తరలించినట్లు తెలిపారు. గతంలో పశువుల దొంగతనం తాళం వేసి ఉన్న ఇల్లు పగలగొట్టడం చైన్ స్నాచింగ్ రాబరీ డెకైటి తదితర సుమారు 25 కేసుల్లో ముద్దాయిగా ఉండి బెయిల్ పై బయటకు వచ్చి తిరుగుతూ చివరగా కొల్లిపర పోలీస్ స్టేషన్ లో రాబరీ కేసులో అరెస్ట్ అయి బెయిల్ పై సుమారు నెల 15 రోజులు క్రితం బయటకు వచ్చి మరల గేదెలు దొంగలించిన

పశువులను తరలిస్తుండగా వారు పట్టుపడ్డారు.సిఐ ఎస్సె తో పాటు హెడ్ కానిస్టేబుల్ గోపి, కానిస్టేబుల్ లు మల్లికార్జునరావు, వెంకట్రావు ఆదం, వెంకటేశ్వరరావు, హోంగార్డు కోటి పాల్గొన్నారు.




# ప్రేమ వివాహం కారణంగా వేధింపులు

- **భార్యను కిరాతకంగా కొట్టిన భర్త – న్యాయం చేయాలని బాధితురాలి వేడుకోలు**

**అన్నమయ్య జిల్లా //మదనపల్లె. ఫిబ్రవరి 2 దీక్ష.**



నియోజకవర్గం రామసముద్రం మండలం కాపల్లి పంచాయతీ బాపనవారిపల్లికి చెందిన సుధాకర్ రెడ్డి అనే వ్యక్తి తన భార్య విజయను కిరాతకంగా కొట్టిన ఘటన కలకలం రేపుతోంది. బాధితురాలు విజయ మాట్లాడుతూ తాము ఇద్దరూ తెలుగు మ్యాట్రిమోనీ ద్వారా పరిచయం ఏర్పడి ప్రేమ కులాంతర వివాహం చేసుకున్నామని తెలిపారు.ఈ వివాహం ఇరు కుటుంబాల పెద్దలకు నచ్చకపోవడంతో మొదటి నుంచి తనపై శారీరక, మానసిక వేధింపులు కొనసాగుతున్నాయని ఆమె వాపోయారు. ఇటీవల భర్త సుధాకర్ రెడ్డి తీవ్రంగా దాడి చేసి గాయపరిచాడని, అయినప్పటికీ తనకు ఇప్పటివరకు న్యాయం జరగలేదని ఆవేదన వ్యక్తం చేశారు. భర్త దాడి కారణంగా తాను భయభ్రాంతులకు గురవుతున్నానని, తన ప్రాణాలకు కూడా ముప్పు ఉందని విజయ తెలిపారు. సోమవారం రాత్రి మరోసారి తీవ్రంగా కొట్టి రక్తం వచ్చేలా గాయపరచడంతో



భర్త ఆమెను మెరుగైన వైద్యం కోసం మదనపల్లి ప్రభుత్వ వైద్యశాల కి 108 వాహనంలో తరలించారు. గ్రామస్తులు మాట్లాడుతూ సంబంధిత అధికారులు వెంటనే స్పందించి భర్తపై కఠిన చర్యలు తీసుకుని తనకు న్యాయం చేయాలని ఆమె కోరారు.



# బెస్ట్ పేరెంట్స్ కావాలంటే ఇలా చేయండి..!

ప్రతి ఒక్కరూ తమ పిల్లలకు ది బెస్ట్ పేరెంట్స్‌గా ఉండాలని అనుకుంటారు. తమ పిల్లలకు స్ఫూర్తిగా నిలవాలని భావిస్తారు. కానీ చాలా మంది పేరెంటింగ్ విషయంలో కొన్ని కొన్ని చిన్న తప్పులు చేస్తుంటారు. దాని వల్ల పిల్లలకు అనుకున్నట్లు బెస్ట్ పేరెంట్స్‌గా ఉండలేకపోతున్నారు. అయితే ఇలా బెస్ట్ పేరెంట్స్‌గా ఉండాలనుకునే వారికి నిపుణులు కొన్ని సహాలు ఇస్తున్నారు. కొందరైతే పిల్లలను పెంచడం పెద్ద బ్రహ్మవిద్య అనుకుంటారు. కానీ పిల్లలను పెంచడం అనుకునేటంత, అనిపించే అంత ఈజీ విషయమేమీ కాదు. పిల్లలను పెంచడం చాలా పెద్ద ఛాలెంజ్. వారికి ఏ విషయం నేర్పించాలన్నా.. ముందుగా వారి తీరును అర్థం చేసుకుని, చెప్పాలనుకున్న విషయాన్ని వారికి అర్థమయ్యేలా చెప్పాలి. ఇలా పిల్లలను పెంచడం అంటే కత్తమీద సామనే చెప్పాలి. అలాంటి సమయాల్లోనే తల్లిదండ్రుల్లో సహనం నశించిపోతూ ఉంటుంది. వారిపై అస్తమానం అరవడం, కొట్టడం లాంటివి చేస్తూ ఉంటారు.

తల్లిదండ్రులుగా మనం వారితో ఎంత మంచిగా ఉన్నాం అన్నదాన్ని బట్టి భవిష్యత్తులో వారి ప్రవర్తన ఉంటుంది. ఆనందకరమైన పేరెంటింగ్ చిట్కాలను సూచిస్తున్నారు.

- రోజులో ఓ గంట సేపైనా పిల్లలతో క్వాలిటీ టైంని వెచ్చించడానికి ప్రయత్నించండి. ఆ సమయంలో వారు సానుకూల దృక్పథంతో ఉండేలా సలహాలు ఇవ్వండి.
- పిల్లలకు మనమే రోల్ మోడల్. మనం ఎలా ఉంటే వారు అలా ఉంటారు. కాబట్టి వారికి ఉదాహరణగా నిలిచే మంచి ప్రవర్తనను కలిగి ఉండండి.
- చిన్న చిన్న విషయాలను నేర్చుకున్నా.. పిల్లలను పెద్దగా ప్రశంసించండి. మెచ్చుకోవడం అనేది వారికి ఎంతో బలాన్ని ఇస్తుంది. మరిన్ని కొత్త విషయాలను నేర్చుకునేలా ప్రోత్సహిస్తుంది.
- ఎవరి నుంచి సహాయం తీసుకున్నా కృతజ్ఞతలు చెప్పడం అలవాటు చేయండి. అలాగే అందరికీ సాయం చేయడాన్ని నేర్పించండి.
- మధ్యాహ్నం పూట ఎలాగూ అంతా స్కూళ్లలో, ఆఫీసుల్లో ఉంటారు. కానీ సాయంత్రం పూట మాత్రం కచ్చితంగా కుటుంబం అంతా కలిసి కూర్చుని భోజనం చేయండి. దీని వల్ల కుటుంబ సంబంధాలు మెరుగవుతాయి. అలాగే తినేప్పుడు ఆహారంలో ఉండే పోషక విలువలు, విటమిన్లు, మినరల్ల గురించి వారికి కొద్ది కొద్దిగా చెబుతూ ఉండండి. దీంతో ఆహారంపై వారికీ అవగాహన వస్తుంది. ఏం తింటే ఏం వస్తుంది? అనేదాన్ని వారూ అర్థం చేసుకుంటారు.
- పిల్లలకు కంప్యూటర్లు, ట్యాబ్స్, ఫోన్లలో ఆటను కాకుండా, శారీరక శ్రమ కలిగించే ఆటలు ఆడటాన్ని ప్రోత్సహించండి. అలాంటి వాతావరణాన్ని కలిగించండి.
- మిగిలిన పిల్లలతో చక్కగా మాట్లాడటం, పెద్దవారితో మర్యాదపూర్వకంగా మాట్లాడటం లాంటి వాటిని కొద్ది కొద్దిగా చెబుతూ ఉండండి. అన్నీ ఒక్కసారే వచ్చేయాలని అనుకోకండి. వారు క్రమ క్రమంగా అన్నింటినీ నేర్చుకుంటారని గుర్తుంచుకోండి.
- వారితో చాలా సున్నితంగా, ప్రేమ పూర్వకంగా, అర్థమయ్యే విధంగా మాట్లాడేందుకు ప్రయత్నించండి. కసురుకోవడం, విసుక్కోవడం చేయకండి. నీకేం రాదు, నీకు ఎన్ని సార్లు చెప్పినా అర్థం కావడం లేదు, నీది మట్టి బుర్ర... లాంటి నెగిటివ్ మాటల్ని వారి దగ్గర అనకండి. ఎప్పుడూ... నువ్వు మంచి వాడివి, నువ్వు అన్నీ చాలా బాగా నేర్చుకుంటావు, నువ్వు తెలివైనవాడివి... లాంటి ప్రయోగాలనే ఉపయోగించండి. ఇవన్నీ చేయడం వల్ల మీ పిల్లలు చాలా మంచి పౌరులుగా ఎదుగుతారు.





# అన్నింటిలోకి సెట్ అయ్యే కర్రీ.. మీరెప్పుడైనా ట్రై చేశారా..?

ప్రతిరోజూ వంటగదిలో ఏం కర్రీ చేయాలన్న దానిపై అమ్మలు తర్జనభర్జన పడుతుంటారు. ఏది చేస్తే ఎవరికి నచ్చదో? అన్న అనుమానం ఒకవైపు ఉన్నా అందరినీ మెప్పించేలా కర్రీ చేస్తారు. అయితే బ్రెడ్ నుంచి రోటీల వరకు ఏంది చేసినా.. అందులోకి వేరే కర్రీ చేయాలంటే కొంత కష్టమే. కానీ ఈరోజు ఒక కర్రీ గురించి చూద్దాం. ఇది బ్రెడ్ నుంచి రోటీ వరకు అన్నింటిలోకి ఈ కర్రీ అద్భుతంగా సూట్ అవుతుందని స్టార్ చెఫ్‌లు కూడా చెప్తున్నారు. మరి ఇంతకీ ఆ కర్రీ ఏంటో తెలుసా.. అదే క్యాబెజీ, ఎగ్ కర్రీ. గుడ్డును ప్రతి రోజూ తినొచ్చు. దీనిని తినడం వల్ల లాభమే తప్ప.. నష్టం ఉండదు. గుడ్డు అంటే పోషకాల గని అనే అంటారు చాలా మంది నిపుణులు. పోషకాలతో నిండిన గుడ్డు మన ఆరోగ్యానికి మంచిది మాత్రమే కాదు, రుచిలో కూడా అద్భుతంగా ఉంటుంది. అంతేకాదు.. దీనితో అనేక రకాల రుచికరమైన వంటకాలు తయారు చేయవచ్చు. ఎగ్ బుర్జీ, ఆమ్లెట్, ఎగ్ పరాటా, ఎగ్ ఫ్రై మొదలైనవి. వీటన్నింటితో మీ ట్రై చేసి ఉంటారు. కొత్తగా ఏదైనా ట్రై చేయాలని అనుకునే వారి కోసం మేము ఈరోజు చాలా ఆరోగ్యకరమైన, రుచికరమైన గుడ్డు రెసిపీని తీసుకొచ్చాం. క్యాబేజ్, గుడ్డుతో తయారుచేసే ఈ ఉపహారం వేగంగా తయారవుతుంది. దీన్ని బ్రెడ్, పరోటాలు, అన్నం, చపాతీలు ఇలా అన్నింటికీ సెట్ అవుతుంది. ఒకసారి ట్రై చేస్తే మళ్ళీ మళ్ళీ తినాలనిపిస్తుంది. కాబట్టి, క్యాబేజ్ ఎగ్ ఫ్రై రెసిపీ ఎలా చేయాలో ఇక్కడ తెలుసుకోండి.

**కావలసిన పదార్థాలు:**

మూడు గుడ్లు, రెండు ఉల్లిపాయలు, ఒక టమాటో, పచ్చిమిర్చి, జీలకర్ర, ఒక స్పూన్ కారం, అర టీస్పూన్ ధనియాల పొడి, అర టీస్పూన్ గరం మసాలా, సరిపడా ఉప్పు, మూడు టీస్పూన్ల నూనె, తరిగిన కొత్తిమీర.

**తయారీ విధానం:**

క్యాబేజ్ ఎగ్ ఫ్రై తయారు చేయడానికి, ముందుగా గ్యాస్ మీద ఒక పాన్ పెట్టి, దానిలో మూడు టేబుల్ స్పూన్ల నూనె వేయండి. నూనె వేడి అయ్యాక దాంట్లో జీలకర్ర వేయండి. జీలకర్ర కాస్త వేయించిన తర్వాత తరిగిన పచ్చిమిర్చి, ఉల్లిపాయలు వేయండి. ఉల్లిపాయలను మూడు నుండి నాలుగు నిమిషాల పాటు వేయించండి. ఇవి లేత గులాబీ రంగులోకి మారగానే సన్నగా తరిగి పెట్టుకున్న క్యాబేజ్ వేయండి. క్యాబేజ్‌ను కూడా మూడు నుండి నాలుగు నిమిషాల పాటు నూనెలో వేయించండి. అవి కాస్త ఉడికి మెత్తగా అయ్యాక, పొడవుగా, సన్నగా తరిగిన టమాటోలను వేయండి. అన్ని కూరగాయలు చక్కగా నూనెలో వేగి మెత్తబడే వరకు ఉడికించండి. మూడు నుండి నాలుగు నిమిషాలు ఉడికించిన తర్వాత, కూరగాయలు బాగా మెత్తగా అయ్యాక, గ్యాస్ ఫ్లేమ్‌ను తగ్గించండి. ఇప్పుడు అందులో ఎర్ర మిర్చి పొడి, కొత్తిమీర పొడి, ఉప్పు, గరం మసాలా వేసి కలపండి. అన్ని మసాలాలను ఒకటి నుండి రెండు నిమిషాల పాటు ఉడికించండి. ఈలోపు మరో స్టవ్ మీద చిన్న ప్యాన్ పెట్టి దానిలో నూనె వేసి గ్యాస్ మీద వేడి చేయండి. నూనె వేడి అయ్యాక దాంట్లో గుడ్లు పగలగొట్టి వేయండి. గుడ్లను బాగా కలుపుతూ చిన్న చిన్న ముక్కలుగా అంటే బుర్జీలా ఉడికించాలి. గుడ్డు బుర్జీ సిద్ధమైన వెంటనే, దాన్ని ఉడుకుతున్న క్యాబేజ్ మిశ్రమంలో కలపండి. రెండింటినీ రెండు నిమిషాల పాటు ఉడికించండి. ఇక అంతే క్యాబేజీ ఎగ్ ఫ్రై రెడీ. కాస్తంత కొత్తిమీర చల్లి సర్వ్ చేసుకోవడమే. ఈ రుచికరమైన క్యాబేజ్ ఎగ్ ఫ్రైని రొట్టె, పరాటా లేదా బ్రెడ్ లేదా అన్నంతో కలిపి తినవచ్చు.





# లావా నగలు.. ధర చూస్తే మతిపోవాల్సిందే..!



నగలు అంటే వేటితో తయారు చేస్తారు. బంగారం, వజ్రవైఢూర్యాలు, ప్లాటినం వంటి ఖరీదైన వాటితో ఆభరణాల తయారీ జరుగుతుంది. ఇవే కాదు.. రోల్డ్ గోల్డ్, పూసలు, ముత్యాలు వంటి వాటితో కూడా అందమైన ఆభరణాల తయారీ జరుగుతుంది. అయితే భూగర్భంలో పుట్టి.. భగభగ మంటూ బయటకు వచ్చే లావాతో కూడా ఆభరణాలు తయారు చేస్తారని మీలే ఎంతమందికి తెలియదు. అవును.. లావాతో కూడా ఆభరణాలను తయారు చేస్తారు. వీటి ధర కూడా భారీగానే ఉంటుంది. అగ్నిపర్వతం పేలినప్పుడు బయటకు వెదజల్లే లావా.. చల్లబడిన తర్వాత బండరాయిలా గట్టిగా మారుతుంది. అలా చల్లబడిన లావాతోనే ఈ ఆభరణాలను తయారు చేస్తారు. ఈ ఆభరణాలను ధరిస్తే బంగారం, వెండి ఆభరణాలను మించిన ఆరోగ్య ప్రయోజనాలు ఉంటాయని నిపుణులు చెప్తున్నారు.

**లావా స్టోన్ ఎలాగుంటుంది?:**

మనం వాడే ప్యూమిస్ స్టోన్ ఉపరితలం లాగే లావా స్టోన్ కూడా ఉంటుంది. చూడ్డానికి మీద చిన్న చిన్న రంధ్రాలు కనిపిస్తాయి. లావా చల్లబడేటప్పుడు దాంట్లో ఉన్న గాలి బుడగల వల్ల, కదలికల వల్ల లావా స్టోన్ మొత్తం అనేక రంధ్రాలుంటాయి. దీంట్లో ఎన్నో రకాల మినరల్లుంటాయి. లావా అంటే మండీ మండీ వేడెక్కి చల్లారాక తయారైంది. అందుకే వాటి రంగు సాధారణంగా నలుపు లేదా బూడిద రంగులో ఉంటుంది. కొన్ని లావా స్టోన్స్ మాత్రం ఎరుపు రంగులో ఉంటాయి. కొన్నిసార్లు లావా ప్రవాహంలో ఇనుము ఆక్సీకరణం చెందడం వల్ల లావా స్టోన్ రంగు ఎర్రగా ఉండొచ్చు.

**లావా రాయిని ఎలా వాడుతారంటే..**

లావా స్టోన్‌ను చాలా రకాలుగా ఉపయోగిస్తారు. పాత్రల తయారీలో, రంగుల తయారీలో, వంట పాత్రలు, పూసలు ఈ రాయితో తయారు చేస్తారు. బట్టలకు రంగులు అద్దడానికి, ఫర్నీచర్ తయారీలో, గోడలు కట్టడానికి, ముఖం, శరీరం పెయింటింగుల కోసం దీన్ని వాడతారు. చర్మాన్ని శుభ్రం చేయడానికీ ఈ స్టోన్ వాడతారు. అలాగే అరోమా థెరపీ కోసం ఈ లావా స్టోన్ పూసలు పనిచేస్తాయి. లావా స్టోన్ తో తయారు చేసిన పాత్రల్లో వంటలు వండితే ఆహారం చాలా సేపు వేడిగా ఉంటుంది. అందుకే పాత కాలంలో కొన్ని చోట్ల లావా స్టోన్ పాత్రల్లోనే ఎక్కువ సేపు ఉడికించి ఆహారం చేసేవాళ్లు.

**లావా స్టోన్ జ్యువెలరీ:**

లావా స్టోన్ ఎన్ని రకాలుగా వాడినా వాటిలో ముఖ్యమైంది మాత్రం లావా స్టోన్‌తో తయారు చేసే జ్యువెలరీ. లావా స్టోన్‌ను పెద్ద పూసలుగా చేసి వాటిని మెడలో హారం లాగా, చేతికి బ్రేస్‌లెట్ లాగా వేసుకుంటారు. దీంతో చేసిన జ్యువెలరీ చర్మానికి ఎంత తాకితే అంత మంచిదని చెబుతారు. నాడీ కొట్టుకునే మణికట్టు, గుండె కొట్టుకునే చోట తాకితే ఎంతో మేలని నమ్ముతారు. వీటి ధర కాస్త ఎక్కువగానే ఉంటుంది.

**ఆందోళన తగ్గిస్తాయి:**

ఈ లావా స్టోన్స్ ఆందోళనను తగ్గించి శరీరాన్ని శాంత పరుస్తాయట. కోపం ఎక్కువగా ఉన్నవాళ్లు, గాబరా పడేవాళ్లు, నెగటివ్ థింకింగ్ ఉన్నవాళ్లు వీటిని ధరించడం వల్ల మానసిక ప్రశాంతత పెరుగుతుంది. భావోద్వేగాలు నియంత్రణలో ఉంచి మానసిక స్థైర్యం పెరగుతుంది. మన శరీరంలో ఉండే మూల చక్రాన్ని ఈ లావా స్టోన్ జ్యువెలరీ ఉత్తేజితం చేస్తుంది. మొక్కకు వేర్లు ఎలాగో శరీరానికి మూల చక్రం అలాంటిదని యోగా శాస్త్రం చెబుతుంది.

**అరోమాథెరపీ:**

ఈ లావా స్టోన్ పూసలు ముట్టుకుంటే మృదువుగా ఉంటాయి. కానీ, వాటి నిండా సన్నం రంధ్రాలుంటాయి. ఈ లక్షణం వల్ల వీటిని అరోమాథెరపీ కోసం వాడతారు. చెప్పాలంటే సుగంధాలు వెదజల్లే డిఫ్యూజర్ లాగా ఇవి పనిచేస్తాయి. మార్కెట్లో వందల రకాల ఎసెన్షియల్ నూనెలుంటాయి. ఒక్కో నూనె ఒక్కో సమస్య తగ్గిస్తుంది. ఆందోళన, ఒత్తిడితో బాధపడేవాళ్లు ఈ పూసల్లో రెండు చుక్కల ఎసెన్షియల్ ఆయిల్ వేసుకుని మెడలో కానీ, చేతికి కాని జ్యువెలరీ పీస్ లాగా పెట్టుకుంటే చాలు. రోజంతా ఆ వాసనతో ప్రశాంతంగా ఉంటారు.







### 40ల్లోనూ సత్తా చాటుతున్న ప్రియమణి..

# సినిమాల లైనప్ మాములుగా లేదుగా!

ఫేడౌట్ అయిందనుకున్న ప్రియమణి 40 ఏళ్ల వయసులో సత్తా చాటుతోంది. తెలుగు, తమిళం, హిందీ అని తేడా లేకుండా నటిచేస్తోంది ఈ భామ. 2017 నుంచి.. 2021 వరకు ఏడాదికి ఒకటీ అర సినిమాలే చేసిన ప్రియమణి ప్రస్తుతం తెలుగు, తమిళంలో వరుస ఆఫర్స్ అందుకుంటోంది. హీరోయిన్స్ పదేళ్ల కెరీర్ సాగించడమే అతి కష్టం. ఇక 20 ఏళ్లంటే.. మాములు మాటలు కాదు.. 2003లో తెలుగు సినిమా 'ఎవరే అతగాడు'తో ఎంట్రీ ఇచ్చి.. 23 ఏళ్లుగా నటిస్తూ.. కెరీర్‌లో ఎప్పుడూ లేనంత బిజీ అయిపోయింది. కన్నడ బ్యూటీ ప్రియమణి రావన్‌తో హిందీలోకి ఎంట్రీ ఇచ్చినా.. జవాన్, 'ఆర్టికల్ 370' హిట్ కావడంతో ప్రియమణి పాపులర్ అయింది. సిని మాలతోపాటు వెబ్ సిరీస్‌లు చేస్తూ.. మూడేళ్లుగా తెలుగు, కన్నడ.. హిందీ అన్న తేడా లేకుండా నటిస్తోంది. 19 ఏళ్లకే కెమెరా ముందుకొచ్చిన ప్రియమణి.. 23 ఏళ్లుగా నటిస్తూనే వుంది. కెరీర్ మొదట్లో కంటే.. 40 ప్లస్‌లోనే మరింత పాపులర్ అయింది. ఈ వయసులో తనకున్న క్రేజ్‌కు హీ రోయిన్‌గా సాగడం కష్టమేనన్న సంగతి ముందే పసిగట్టిన ప్రియమణి.. క్యారెక్టర్ ఆర్టిస్ట్‌గా యూ టర్న్ తీసుకుంది.

అందుకే కాబోలు భాషతో సంబంధం లేకుండా.. ఇంపార్టెంట్ రోల్స్ చేసుకుంటూ తనకంటూ క్రేజ్ క్రియేట్ చేసుకుంది. మన శంకరవరప్రసాద్ తర్వాత చిరంజీవి నటించే బాబీ సినిమాలో ఓ ఇం పార్టెంట్ రోల్ కోసం ప్రియమణి పేరు వినిపిస్తోంది. ఈ బంపర్‌ఆఫర్ కొడితే మాత్రం.. తెలుగులో మళ్లీ ప్రియమణి బిజీ కావడం ఖాయం.

# 'ధురంధర్' డైరెక్టర్‌తో అల్లు అర్జున్?.. పాన్ ఇండియా స్టార్మ్ పక్కా!

- **డిస్కషన్ స్టేజ్‌లో ఆదిత్య డ్రీమ్ ప్రాజెక్ట్**


'ధురంధర్' మూవీతో భారీ సక్సెస్ అందుకున్న డైరెక్టర్ ఆదిత్య ధర్.. మరో భారీ ప్రాజెక్ట్‌కు సన్నాహాలు చేస్తున్నాడని తెలుస్తోంది. తన డ్రీమ్ ప్రాజెక్ట్‌ను 'ఐకాన్ స్టార్' అల్లు అర్జున్‌కు ఆదిత్య ధర్ నేరేట్ చేసినట్లు ఇండస్ట్రీ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారింది. ప్రస్తుతం ఈ ప్రాజెక్ట్ పూర్తిగా డిస్కషన్ స్టేజ్‌లో ఉందని సమాచారం. 'ధురంధర్ 2' థియేటర్లలో విడుదలైన తర్వాతే దీనిపై అధికారిక ప్రకటన వచ్చే అవకాశాలు ఉన్నట్లు నెట్టింట టాక్ వినిపిస్తోంది.

అల్లు అర్జున్ కెరీర్ ప్రస్తుతం పీక్ ఫేజ్‌లో ఉంది . పాన్ ఇండియా స్థాయిలో బన్నీ క్రేజ్ రోజురోజుకీ పెరుగుతోంది. ఇప్పటికే AA22, AA23గా రెండు భారీ ప్రాజెక్టులు పైప్‌లైన్‌లో ఉన్నాయి. ఇవి రెండూ కూడా భారీ బడ్జెట్, గ్రాండ్ స్కేల్‌లో తెరకెక్కనున్న చిత్రాలేనని ఇండస్ట్రీ వర్గాలు చెబుతున్నాయి. ఈ ప్రాజెక్టులు కూడా బాక్సాఫీస్ వద్ద వెయ్యి కోట్ల మార్క్‌ను టచ్ చేసే సామర్థ్యం ఉన్నవేనని అంచనాలు ఉన్నాయి. మరోవైపు సంచలన దర్శకుడు సందీప్ రెడ్డి వంగాతో అల్లు అర్జున్ సినిమా కూడా చర్చల దశలో ఉందని రిపోర్ట్స్ వస్తున్నాయి. ఈ కాంబినేషన్ కన్ఫర్మ్ అయితే పాన్ ఇండియా స్థాయిలో కొత్త రికార్డులు క్రియేట్ అయ్యే అవకాశం ఉంది.

ఇప్పటికే స్టైలిష్ ఐకాన్ అల్లు అర్జున్ ఖాతాలో రెండు వెయ్యి కోట్ల సినిమాలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో మూడో 1000 కోట్ల బ్లాక్‌బస్టర్ దిశగా అడుగులు వేస్తున్నాడన్న టాక్ మరింత ఉత్సాహాన్ని పెంచుతోంది. ఆదిత్య ధర్, అల్లు అర్జున్ కాంబినేషన్ న్యూస్ ఇప్పుడు సినీ ఇండస్ట్రీని కుదిపేస్తున్నాయి. అధికారిక ప్రకటన కోసం బన్నీ అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఒకవేళ ఈ డ్రీమ్ ప్రాజెక్ట్ కన్ఫర్మ్ అయితే.. అది నిజంగానే పాన్ ఇండియా స్టార్మ్ అవుతుందనడంలో ఎలాంటి సందేహం లేదు.








### 'మ్యాడ్ 3' లో కొత్త గ్యాంగ్..

# టైటిల్ కూడా మార్చేశారా!

టాలీవుడ్‌లో చిన్న సినిమాగా వచ్చి బాక్సాఫీస్ వద్ద భారీ విజయాన్ని అందుకున్న చిత్రం 'మ్యాడ్'. ఆ తర్వాత వచ్చిన 'మ్యాడ్ 2' కూడా అదే స్థాయిలో యూత్‌ను ఆకట్టుకుని, కాసుల వర్షం కురిపించింది. దర్శకుడు కళ్యాణ్ శంకర్ మార్క్ కామెడీ, నార్నె నవీన్, రామ్ నితిన్, సంగీత్ శోభన్‌ల పర్‌ఫార్మెన్స్‌తో ఈ సిరీస్ ఒక బ్రాండ్‌గా మారిపోయింది.

తాజాగా, ఈ ఫ్రాంచైజీ నుండి రాబోతున్న 'మ్యాడ్ 3' (Mad 3) గురించి ఒక ఆసక్తికరమైన అప్‌డేట్ ఫిలింనగర్లో చక్కర్లు కొడుతోంది.

ఈసారి 'మ్యాడ్ 3'లో పాత గ్యాంగ్‌కు బదులుగా కొత్త కాస్టింగ్‌ను పరిచయం చేయబోతున్నట్లు తెలుస్తోంది. తాజా సమాచారం ప్రకారం, 'లిటిల్ హార్ట్స్' చిత్రంతో గుర్తింపు తెచ్చుకున్న జేయ్ కృష్ణ, 'కోర్ట్' ఫేం హర్ష్ రోషన్ ఈ సినిమాలో ప్రధాన పాత్రల్లో నటించబోతున్నారట. ఈ కొత్త కాంబినేషన్ యూత్‌కు సరికొత్త వినోదాన్ని పంచుతుందని మేకర్స్ భావిస్తున్నారు. అంతేకాకుండా, ఈ చిత్రానికి 'మ్యాడ్ జూనియర్స్' అనే టైటిల్‌ను ఖరారు చేసినట్లు వార్తలు వినిపిస్తున్నాయి. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య ఈ చిత్రాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. ఇప్పటికే ఈ సినిమా షూటింగ్ సైలెంట్‌గా మొదలైందని, త్వరలోనే అధికారికంగా కొత్త కాస్టింగ్ వివరాలను ప్రకటించే అవకాశం ఉందని తెలుస్తోంది. మ్యాడ్ సిరీస్‌లో ఉండే ఆ క్రేజీ కామెడీ ఈ 'జూనియర్స్' తో కూడా రిపీట్ అవుతుందో లేదో చూడాలి!


# సౌత్ ఇండస్ట్రీని ఏలేస్తున్న అస్సాం బ్యూటీ.. సినిమా లైనప్ మాములుగా లేదుగా!

మోడల్‌గా కెరీర్ స్టార్ట్ చేసిన అస్సాం బ్యూటీ నాలుగేళ్లు తిరగకుండా సౌత్ ఇండస్ట్రీని ఏలేస్తోంది. కన్నడ తప్ప సౌత్ ఇండియన్ లాంగ్వేజెస్ అన్నింటిలోనూ బిజీగానే ఉంది ఈ భామ. వరుసగా 8 సినిమాలు చేస్తున్న ఆ అమ్మడు ఎవరో చూసేద్దామా..

డ్రాగన్ రిలీజ్ తర్వాత 'కాయాదు లోహర్' తన కాల్షీట్స్ ఇవ్వడానికి కసరత్తులే చేసింది. స్టార్ హీరోలు ఛాన్సులు ఇచ్చినా.. కాల్షీట్స్ వెతుక్కోవాల్సిన పరిస్థితిలో పడిపోయింది. క్రేజీ హీరోయిన్స్.. మూడు నాలుగు సినిమాలు చేస్తుంటే.. కాయాదు ప్రస్తుతం ఏకంగా 8 మూవీస్ చేస్తూ క్షణం తీరిక లేకుండా గడిపేస్తోంది. ఒక్క సినిమా తల రాతను మార్చేస్తుందనడానికి కాయాదు లోహర్ బెస్ట్ ఎగ్జాంపుల్. నాలుగేళ్లపాటు నాలుగు సినిమాలు చేసినా రాని గుర్తింపును డ్రాగన్ తీసుకొచ్చింది.. దీనితో క్రేజీ హీరోయిన్ అయిపోయింది.

ప్రదీప్ రంగనాథ్, కాయాదు జంటగా నటించిన తమిళ చిత్రం డ్రాగన్ తమిళంలోనే కాదు.. తెలుగులో ఘన విజయం సాధించింది. తెలుగు రైట్స్‌ను 3 కోట్లకు అమ్మితే.. 10 కోట్లు వచ్చింది. తెలుగులో అల్లూరి మూవీలో శ్రీవిష్ణుతో జత కట్టినా సినిమా ఫ్లాప్ కావడంతో, మరో ఛాన్స్ దక్కలేదు. డ్రాగన్ హిట్ తర్వాత తెలుగులో బిజీ అయిపోతోంది కాయాదు. 'ఫంకీ' మూవీలో విశ్వక్ సేన్ హీరోయిన్‌గా సెలెక్ట్ అయింది. నాని పాన్ ఇండియా మూవీ 'ది ప్యారడైజ్'లో ఛాన్స్ కొట్టేసింది.

25 ఏళ్ల కాయాదు సినిమా ఎంట్రీ 21 ఏళ్లకే 'కన్నడ మూవీ 'ముగిల్‌పేటే'తో మొదలైంది. ఆతర్వాత మలయాళం, తెలుగు, మరాఠి మూవీస్ చేసినా రాని గుర్తింపు తమిళ డెబ్యూ డ్రాగన్ తీసుకొచ్చింది. ఈ అమ్మడి కెరీర్‌ను మార్చేసి క్రేజీ హీరోయిన్ని చేసేసింది. ప్రస్తుతం తమిళంలో 3, మలయాళంలో 3, తెలుగులో 2 ఇలా మొత్తం 8 సినిమాలు వరుస పెట్టి చేస్తోంది. మరి స్టార్ హీరోలు పిలిచి ఛాన్స్ ఎప్పుడిస్తారో చూడాలి మరి.





Printed, Published and Owned by SITARALLA SRIRAMULU and Printed at M/s SRI DIVYA PRINTERS, Plot No. 33 & 34, 2nd Floor, Vasthu Colony, LB Nagar, Ranga Reddy, Telangana - 500074 and Published at H.No. 10-1-101/10. Bhagya Nagar Colony, Lingojiguda, Saroornagar, Ranga Reddy, Telangana - 500035. EDITOR: SITARALLA SRIRAMULU , RNI. No. TELTEL/2015/62524. Cell: 9966443465